


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 01-01-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 97 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అత్యవసర సేవల వాహనాలను ప్రారంభించిన సీఎం జగన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విపత్తు నిర్వహణ, అత్యవసర సేవలకు సంబంధించిన 14 వాహనాలను, వీటితో పాటు అత్యవసర తరువాయి 2లో..

## భారత ప్రజలకు స్వదేశీ టీకానే

### వ్యాక్సిన్ తీసుకున్నా.. జాగ్రత్త తప్పదన్న ప్రధాని



దిల్లీ: కరోనాకు వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు ధరించడం, భౌతికదూరం వంటి నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఏర్పాటు చేయనున్న ఎయిమ్స్‌కు మోదీ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కొవిడ్ పరిస్థితులు, వ్యాక్సినేషన్ వివరాలు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా దేశంలో కరోనా కేసులు తగ్గుముఖం పడుతున్నాయని చెప్పిన ప్రధాని.. ప్రజలకు స్వదేశీ టీకానే అందిస్తామని వెల్లడించారు. " కరోనాకు ఔషధం వచ్చేంతవరకు విశ్రాంతి తీసుకోవద్దు.. జాగ్రత్తగా ఉండాలి' అని నేను పదేపదే చెప్పాను. కానీ, తరువాయి 2లో..




## సమన్వయంతో పనిచేస్తా



అమరావతి : ఆంధ్రప్రదేశ్ నూతన సీఎస్‌గా ఆదిత్యనాథ్ దాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఛీఫ్ సెక్రటరీగా అవకాశం కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆదిత్యనాథ్ దాస్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పనిచేస్తానని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆయన లక్ష్యం మేరకు పోలవరం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని ఇబ్బందులను అధిగమించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని, ప్రతి సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అధికారులంతా పనిచేస్తామని సీఎస్ ఆదిత్యనాథ దాస్ తెలిపారు.

**సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన ఆదిత్యానాథ్ దాస్**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీ చీఫ్ సెక్రటరీ అదిత్యానాథ్ దాస్, పదవీ విరమణ చేసిన మాజీ సీఎస్ నీలం సాహ్ని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

నీలం సాహ్ని ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమితులయిన సంగతి తెలిసిందే.

## ఇప్పటికే 95 శాతం హామీలు అమలు

### మంత్రి పేర్ని నాని



పశ్చిమగోదావరి : ప్రజల సమస్యలు తీర్చడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారన్నారు. "ఇప్పటికే దశలు వారీగా బ్రాందీ షాపులను తగ్గిస్తున్నారు. రాబోయే కాలంలో పూర్తిగా బ్రాందీ షాపులను నిర్మూలన చేస్తారు. మద్యానికి బానిసలయినా కుటుంబంలో పిల్లలు కార్మికులుగా చేస్తున్నారు. దాన్ని అధిగమించడానికి 'అమ్మ ఒడి' పథకం రూపుదిద్దు కుంది. సీఎం జగన్ చెప్పారంటే.. చేస్తారంతే. పేదవారి సొంతింటి కలను నెరవేర్చారు. సుమారు 10 కోట్ల రూపాయలతో 30 లక్షల 54 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకుంటే.. 90 రోజుల్లో ఇల్లు కట్టించి ఇస్తాం. ఇప్పటికే సీఎం జగన్ 95 శాతం హామీలను అమలు చేశారని" మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు.




# విశాఖ నగరంలో 1,80,000 మందికి ఇళ్ల పట్టాలు

### రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి





మధురవాడ : రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు రూ. 70,000 కోట్లు విలువ ఇళ్ళు కాదు.. ఊళ్ళు కట్టిస్తున్నాం రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, రాష్ట్ర మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, చెరుకువాడ శ్రీరంగనాథరాజు పేదలందరికీ ఇళ్ళు పథకం లో ఇళ్ళస్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం

భీమిలి నియోజకవర్గంలో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం లో భాగంగా కొమ్మది స్పోర్ట్స్ ట్రైనింగ్ కాంప్లెక్స్ లో భారీ స్థాయిలో సభ ఏర్పాటు చేసి, ఇళ్ళ పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. భీమిలీ నియోజకవర్గం, వీఎంసి 5,6,7,8, వార్డులకు సంబందించిన దాదాపుగా పదిహేడు వేల మంది లబ్దిదారులకు భారీ స్థాయిలో నిర్వహించిన వైస్సార్ జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి , రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీరంగనాథరాజు ఇళ్ళు లేని నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, భీమిలీ నియోజకవర్గంలో కన్నుల పండుగగా జరుగుతున్న ఇళ్ల పట్టాల పంపిణీ భీమిలీ నియోజకవర్గం వీఎంసి 5,6,7,8 వార్డులలో దాదాపుగా 17 వేలకు పైగా ఇళ్ల పట్టాలు పంపిణీ ఊళ్లునిర్మిస్తున్న చరిత్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదపేదలకు ఇళ్లను కాదు ఊళ్లను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నారుకుల, మత, వర్గాలకు అతీతంగా ఇళ్ళు నిర్మిస్తున్నారు. ఇళ్లపట్టాల విషయంలో జిల్లాలో ఎక్కడా అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నాం. పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుంది. పేదింట సంక్రాంతి ముందే వచ్చింది, రోజంతా కాయకష్టం చేసుకొని సాయంత్రానికి నిలువగూడు లేకుండా అద్దె ఇంట్లో తరువాయి 7లో..

## విద్య, వైద్య రంగాలపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి

### పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

తాడేపల్లి: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కరోనా విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, కోటి మందికిపైగా కరోనా పరీక్షలు చేసి భయాందోళనలు తొలగించామని పేర్కొన్నారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకుని కరోనా కట్టడి చేశామన్నారు. "సీఎం జగన్ పేదల సొంతింటి కలను నెరవేర్చారు. 30.75 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నాం. విద్య, వైద్యరంగాలపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారు. నాడు-నేడు ద్వారా మార్పులు తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టాం.

అమ్మఒడి ద్వారా తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నాం. మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం ఉండేలా చర్యలు తీసుకున్నాం.

వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చామని" మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.



## జనవరి 9న రెండో విడత అమ్మఒడి

### విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత అమ్మఒడి కార్యక్రమం జనవరి 9న ప్రారంభమవుతుందని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ, సీఎం సూచనల మేరకు జనవరి 5 వరకు అమ్మఒడి మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. జనవరి 6న అమ్మఒడి అర్హుల జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అమ్మఒడి ఇవ్వడంలేదనేది తప్పుడు ప్రచారమన్నారు.

పారిశుద్ధ్య కార్మికులందరికీ అమ్మఒడి ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. రెండో విడత అమ్మఒడి కోసం రూ.6,450 కోట్లు కేటాయించామన్నారు. గత ఏడాది అమ్మఒడి అందిన అందరూ రెండో విడతకి అర్హులేనని మంత్రి సురేష్ వెల్లడించారు.



# 2021 నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా

## జివియంసి కమిషనర్ జి.సృజన ప్రగతి నివేదిక






విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ 2020వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2021కు ఆహ్వానం పలుకుతున్న సందర్భంగా మీ అందరికి హృదయపూర్వక ముందస్తు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేసుకుంటున్నాను. 2020వ సంవత్సరంలో జిల్లా కలక్టర్, జివిఎంసి స్పెషల్ ఆఫీసరు వి. వినయ్ చంద్ అందరు ప్రజాపతినిధులు, జివిఎంసి అధికారులుకు, సిబ్బందికి, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులుకు, విశాఖ వాసులుకు, జివిఎంసి అభివృద్ధిలో భాగాస్వామ్యులైనందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

2020వ సంవత్సరంలో సాధించిన ప్రగతి, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2021లో మరింత నూతన ఉత్సాహంతో విశాఖ నగర సమగ్ర ప్రగతికి నిర్దేసించుకొని లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేస్తామని హామీనిస్తున్నాను.

**ఇంజినీరింగ్ పనులు పురోగతి:-** మహా విశాఖ నగర పాలక సంస్థ 2020 %--% 21 ఆర్థిక సంవత్సరంలో సుమారు 110 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.

**స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు:-** 2020 - 21 ఆర్థిక సంవత్సరంలో 150కోట్లతో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులైన ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో నీటి సరఫరా మెరుగుపరచడం, మరియు సౌర్య విద్యుత్ ప్లాంటులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకనూ, 12టి.ఎం.సి.ల పోలవరం నీటిని నరవకు తీసుకురావడానికి మరియు ఇతర నీటి సరఫరా పథకాల నిమిత్తం రూ.14,963కోట్లతో ప్రతిపాదనలు తయరు చేయబడుచున్నాయి. ఉద్యాన శాఖ క్రింద 56పనులను చేపట్టడానికి రూ.24కోట్లు మంజూరు చేయడం జరిగింది.

అమృత్ పథకం క్రింద 282కోట్లతో పలు నీటి సరఫరా పనులు చేపట్టడం జరిగింది. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు క్రింద 61 పనులు రూ.940కోట్లతో ప్రతిపాదించగా అందులో ఈ సంవత్సరం నందు పలు పనులు సుమారు రూ. 83కోట్లు పూర్తి చేయబడ్డాయి. రూ.943కోట్లతో సివరేజ్ (యు.జి.డి.) పనులు చేపట్టబడినవి. ఎలక్ట్రికల్ విభాగం నందు వివిధ ఆధునీకరణ పనులు రూ.29.70కోట్ల వ్యయంతో చేపట్టడం జరిగినది.

**స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా** : జివిఎంసి పరిధిలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్, స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం, చెత్త రహిత నగరంగా, బహిరంగ మల విసర్జన రహిత నగరంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్టిఫికేట్స్ ను అందజేసింది. 2020 సంవత్సంలో స్వచ్ఛ సర్వేక్షణ్ లో 9వ ర్యాంకు సాధించడం

జరిగినది. దేశంలో ఇప్పుడు జరుగుచున్న స్వచ్ఛ సర్వేక్షణ్-2021 నిబంధనలకు అనుగుణంగా జివిఎంసి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉత్తమ ర్యాంకు సాధనకు ప్రజల సహకారంతో కార్యాచరణ అమలు చేయుట జరుగుచున్నది. గార్బేజ్ ఫ్రీ సిటీ క్రింద మూడు స్టార్లు ఓ.డి.ఎఫ్.౦౦ ధృవపత్రాలను జివిఎంసి ఈ సంవత్సరం సాధించింది.

**ప్రజారోగ్యం:** నగరంలోని ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ డస్ట్ బిన్ రహిత వార్డు పద్దతికి శ్రీకారం చుట్టి, ప్రస్తుతం ఆరు వార్డులలో ప్రవేశ పెట్టడమైనది. మిగిలిన వార్డులలో త్వరలో దశల వారీగా ప్రవేశపెట్టడం జరుగుతుంది. చెత్తను తరలించే వాహనాలు వాటర్ ట్యాంకర్లకు వెహికల్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయడమైనది. చెత్తను బహిరంగంగా తరలించకుండా మోడర్న్ కంపాక్టర్ కంటైనర్ ద్వారా చెత్తను శాస్త్రీయ పద్దతిలో డంపింగు యార్డుకు తరలించడం జరుగుతుంది. అనేక ఆధునిక పద్దతులను ఉపయోగించి చెత్తను సేకరించడం మరియు ప్రోసస్సింగ్ చెయ్యడం, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టడం జరిగింది.

గత ఏడాది కంటే ఈ ఏడాది సీజనల్ వ్యాధులు తీవ్రత తగ్గుముఖం పట్టింది. నగరంలో గత ఏడాది 89మలేరియా కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం 43కేసులు, డెంగ్యూ 827 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 129 కేసులు, చికున్ గున్యా 27 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 10 కేసులు నమోదు అయినవి.

**టౌన్ ప్లానింగ్:-** పట్టణ ప్రణాళికా విభాగం ద్వారా ఈ సంవత్సరమునకు గాను 71.12కోట్లు ఆదాయం లభించింది. 2020 సంవత్సరంలో 4780 గృహ, వాణిజ్య నిర్మాణములకు అనుమతులు ఇవ్వడం జరిగింది. బి.పి.ఎస్. క్రింద 6167 దరఖాస్తులలో 6123 మంజూరు చేయడం జరిగింది. ఇంకా 44 దరఖాస్తులు మిగిలియుండగా ఇప్పటి వరకు రూ. 77.33కోట్లు ఆదాయం చేకూరింది. మాస్టర్ ప్లానుకు అనుగుణంగా 25రోడ్లను 44.89కిలో మీటర్ల మేర అభివృద్ధి చేయటం జరుగుతుంది. ఇప్పటివరకు పట్టణ ప్రణాళికా విభాగంలో 2020వ సంవత్సరంలో 81.03కోట్ల ఆదాయం సమకూరింది. ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద ఈ సంవత్సరం 1777దరఖాస్తులు స్వీకరించి 9.77కోట్లు ఆదాయం రాబట్టడం జరిగినది. నగరంలో 2817 ఆక్రమణలను మరియు అక్రమ నిర్మాణాలను తొలగించడము జరిగినది.

**రెవిన్యూ:-** జివిఎంసి 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.235కోట్లు ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్ను క్రింద వసూలు చేయుట జరిగినది. నీటి చార్జీల క్రింద ఈ సంవత్సరంలో 20కోట్లు ఇప్పటివరకు వసూలు చేయడం జరిగినది. ఇంకనూ, ఈ సంవత్సంలో ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను క్రింద 39.15కోట్లు ఆదాయాన్ని

పెంచడం జరిగినది.

**యు.సి.డి:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలు, పథకాలు, ప్రోత్సాహకాలు అందించడంలో భాగంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం వాటిలో . . .

**వార్డు సచివాలయాలు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం జివిఎంసిలో వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగినది.

**పేదలందరికీ ఇళ్ళు:** పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద టిడ్కో గృహములు 24,192 మందికి, ఇండ్ల స్థలాలు 1,82,666 మందికి, బి.ఎల్.సి. లబ్దిదారులు 8,262మందికి ధ్రువపత్రముల పంపిణీ కార్యక్రమం చేపట్టడమైనది.

**వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక:** వై.ఎస్.ఆర్. పెన్షన్ పంపిణీ పథకంలో 1,43,640మందికి ప్రతీ నెల రూ.35.60కోట్ల మొత్తాన్ని బట్వాడా చేయడం జరుగుతుంది. వై.ఎస్.ఆర్. చేయూత పథకం క్రింద 73147 మందికి రూ.549కోట్లు, వై.ఎస్.ఆర్. ఆసరా పథకం క్రింద 21970 మహిళా సంఘాలకు రూ.596కోట్లు, సున్నా వడ్డీ పథకం క్రింద 20,914 గ్రూపులకు రూ.54కోట్లు అందించడం జరిగినది మరియు బ్యాంకు లింకేజ్ క్రింద 8358 గ్రూపులకు రూ.273 కోట్లు ఆర్థిక సహాయము అందించడమైనది. నవరత్నాల పథకంలో భాగంగా జగనన్న తోడు పథకం క్రింద చిరు వ్యాపారులకు 23,371 మందికి 28 కోట్లు, పి.ఎం. స్వానిధి క్రింద 6630 మంది చిరువ్యాపారాస్తులకు 7కోట్లు మంజూరు చేయగా, వై.ఎస్.ఆర్. భీమా క్రింద 2,13,651 మహిళా సభ్యులకు భీమారక్షణ చేయడమైనది.

**విద్యాశాఖ:-** స్మార్ట్ సిటీ అభివృద్ధి నిర్వహణ నగరంలోని పలు పాఠశాలలను సిటీస్ చాలంజి లో భాగంగా ఇప్పటికే పలు పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగినది. వాటితో పాటు, విద్యార్థులకు పూర్తి స్థాయిలో మౌళిక వసతులను కల్పిస్తున్నాము. విద్యార్థుల ఆరోగ్యం కోసం నూతనంగా వాటర్ బెల్స్ కార్యక్రమాన్ని

చేపడుతున్నాము. స్వచ్ఛ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టడమైనది. ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు అమ్మఒడి అందేలా చర్యలు చేపడుతున్నాం. నాడు - నేడు పథకం గ్రేటర్ పరిధిలోని 50 పాఠశాలలలోను మరింత అభివృద్ధి చేపడుతున్నాం. పాఠశాలలో జగనన్న విద్యా కానుక క్రింద విద్యార్థులకు ఉచితంగా

పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు పంపిణీ చేయడమైనవి. స్మార్ట్ క్లాసులు ఏర్పాటు చేస్తున్నాం. 14.50 లక్షల వ్యయంతో "అభ్యాసన" పథకం చేపట్టాం. జివిఎంసికి సంబందించి 25మంది విద్యార్థులు ఆర్.జి.యు.కె.టి. %--% సి.ఇ.టి నందు ఉత్తీర్ణత పొంది ఐ.ఐ.ఐ.టి కాలేజిలో సీట్లు పొందుతున్నారు. జివిఎంసి పాఠశాలలో చదువుచున్న 9, 10 విద్యార్థులకు కెరీర్ గైడన్స్ క్రింద ఉచిత శిక్షణ కార్యక్రమం అందజేయడం జరిగినది.

**పార్కుల అభివృద్ధి:-** జివిఎంసి పరిదిలోని 2.21 లక్షల మొక్కలను నాటడం జరిగింది. ఇంకా, హెలీకాప్టర్ ద్వారా వాయు మార్గం గుండా ఎత్తైన కొండలపై ప్రగతి భారతి ఫౌండేషన్ మరియు తూర్పు నౌకాదళం సహకారంతో లక్ష

విత్తన బంతులను జల్లించడమైనది.

25మియావాకి పార్కులు 1.47లక్షల మొక్కల ప్లాంటేషనుతో అభివృద్ధి చేయడం జరుగుచున్నవి. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తూ, ముఖ్యంగా డయల్ యువర్ కమిషనర్, ఇ - స్పందన వంటి కార్యక్రమాలు ఈ కరోనా కాలంలో కూడా నిర్వహించి ప్రజల సమస్యలను సిటీ ఆపరేషన్ సెంటర్ కు అనుసంధానించి త్వరితగతిన పరిస్కరించబడుతున్నవి.

**అవార్డులు:-** జివిఎం సి ఆధ్వర్యంలో, బీచ్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన ఆల్ ఎబిలిటీ పార్కు, స్పయిన్ దేశ రాజధాని బార్సిలోనాలో జరిగిన స్మార్ట్ సిటీఎక్స్పో -2020 నందు అంతర్జాతీయ ఖ్యాతి నొంది, జాతీయంగా, అంతర్జాతీయంగా విశాఖ నగరానికి గుర్తింపు తెచ్చింది.

ఇటీవల నగర పరిధిలో, గృహ నిర్మాణాలలో ఉత్తమ

స్థాయి నిర్వహణ కనబర్చినందుకు, భారత ప్రభుత్వం జివిఎంసి కి ఉత్తమ కార్పొరేషన్ గా గుర్తుంచి అవార్డు ప్రకటించడమే గాకుండా, నగరానికి చెందినా సాత్రబోయిన దుర్గకు ఉత్తమ లబ్దిదారినిగా జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చినది. విశాఖ నగర అభివృద్ధికి తోడ్పాటును అందించే దిశగా చేస్తున్న కృషికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మొదటి పేజీ తరువాయి

## అత్యవసర సేవల వాహనాలను ప్రారంభించిన సీఎం జగన్

పోలీస్ సేవల కోసం మరో 36 వాహనాలు ప్రారంభించారు. గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ కార్యక్రమం ద్వారా వీటిని ప్రారంభించారు. ఎటువంటి విపత్తు జరిగినా అన్ని ఉపకరణాలు ఉండేలా.. 20 మంది ఎస్డీఆర్ఎఫ్ టీం వెళ్లేలా విపత్తు నిర్వహణ, అత్యవసర సేవలకు చెందిన 14 వాహనాలు రూపుదిద్దుకున్నాయి. అత్యాధునిక వీడియో కెమెరాలతో సెంట్రల్ కమాండ్ రూమ్‌కి ఇవి కనెక్ట్ కానున్నాయి. వీటి ద్వారా ఫీల్డ్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి పోలీస్ శాఖ సత్వర నిర్ణయాలు తీసుకోనుంది.

## భారత ప్రజలకు స్వదేశీ టీకానే

ఇప్పుడు పరిస్థితులు మారాయి. 2021లో మన మంత్రం ఏంటంటే.. 'టీకా తీసుకున్నా.. జాగ్రత్తలు పాటించాలి'' అని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో కరోనా వ్యాక్సిన్ పంపిణీ సన్నాహాలు చివరి దశలో ఉన్నాయని, అతిపెద్ద వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం చేపట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. దేశంలో ఉత్పత్తి అయిన టీకానే ప్రజలకు అందిస్తామని ఈ సందర్భంగా ప్రధాని వెల్లడించారు. త్వరలోనే స్వదేశీ టీకాను అందుబాటులోకి తెస్తామని, నూతన సంవత్సరంలో వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామని చెప్పారు.

ప్రపంచ ఆరోగ్య కేంద్రంగా భారత్..

భారత్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య కేంద్రంగా మారిందని, అన్ని దేశాల చూపు మనవైపే ఉందని ప్రధాని మోదీ అన్నారు. భారత్‌లో వైద్య విద్యను మరింత మెరుగుపరిచేందుకు కేంద్రం విస్తృతంగా పనిచేస్తోందన్నారు. ఇక కేంద్రం తీసుకొచ్చిన ఆయుష్మాన్ భారత్ యోజనతో రూ.30వేల కోట్లకు పైగా పేద ప్రజల సొమ్ము ఆదా అయిందని చెప్పారు. పేద ప్రజలకు జన ఔషధ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడు వేలకు పైగా ఈ కేంద్రాలు ఉండగా.. అక్కడ మందులు సాధారణం కంటే 90శాతం తక్కువ ధరకు లభిస్తున్నాయని చెప్పారు.

వదంతులు నమ్మొద్దు..

మన దేశంలో వదంతులు తొందరగా వ్యాపిస్తాయని, కొందరు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పుకార్లు సృష్టిస్తారని మోదీ తెలిపారు. వ్యాక్సినేషన్ కార్యక్రమంపై కూడా అలాంటి వదంతులే వస్తున్నాయని, అలాంటి వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 'కొవిడ్‌పై పోరు అంటే.. కంటికి కనిపించని శత్రువుతో యుద్ధం చేస్తున్నట్లే. ఇలాంటి సమయంలో వదంతులపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. ఒక బాధ్యతాయుత పౌరుడిగా సోషల్‌మీడియాలో వచ్చే పుకార్లకు దూరంగా ఉండాలి' అని మోదీ పిలుపునిచ్చారు.

## భాజపాలో చేరిన మరో క్రికెటర్

న్యూఢిల్లీ : టీమ్‌ఇండియా నుంచి మరో క్రికెటర్ రాజకీయాల్లో అరంగేట్రం చేశారు. మాజీ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ భారతీయ జనతా పార్టీలో చేరారు. తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయన భాజపాలో చేరడం గమనార్హం. 20 ఏళ్ల క్రికెటర్, కోచ్‌గా, మరో 20 ఏళ్లు కామెంటేటర్‌గా పనిచేసిన తాను ఇకపై ప్రజా జీవితానికి అంకితమవుతానని పేర్కొన్నారు. 1985లో ఛాంపియన్‌షిప్ ఆఫ్ క్రికెట్ గెలిచిన జట్టులో శివరామకృష్ణన్ సభ్యుడు. ఆ టోర్నీలో పది వికెట్లు తీసిన ఆయనే అత్యుత్తమ బౌలర్‌గా నిలిచారు. 1983 నుంచి 1986 వరకు ఆయన టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించారు. 9 టెస్టులు, 19 వన్డేలు ఆడి 41 వికెట్లు తీశారు. 76 ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లో 154, 33 లిస్ట్-ఏ మ్యాచుల్లో 37 వికెట్లు పడగొట్టారు. ఆ తర్వాత కోచింగ్ బాధ్యతలు చేపట్టారు. 2000 సంవత్సరం నుంచి క్రికెట్ వ్యాఖ్యాతగా అభిమానులను అలరిస్తున్నారు.

దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు జట్టు యాజమాన్యం, అభిమానుల అంచనాలను అందుకోలేకపోయానని శివరామకృష్ణన్ అన్నారు.

ఆటగాడు, కోచ్, కామెంటేటర్‌గా 40 ఏళ్లు క్రికెట్‌కు అంకితమైన తాను ఇప్పుడు మరో సవాల్‌కు సిద్ధమవుతున్నానని వివరించారు. 'నా నగరం చెన్నై, నా రాష్ట్రం తమిళనాడు నాకు తొలి ప్రాథామ్యాలు.

ఈ రెండింటి అభివృద్ధి కోసం పనిచేస్తాను. క్రికెటర్‌గా నా ప్రతిభకు నేను న్యాయం చేయలేదని తెలుసు. రాజకీయాల్లోనైనా అత్యుత్తమంగా రాణించేందుకు ప్రయత్నిస్తాను. ప్రజలు, పార్టీ, రాష్ట్రం, దేశానికి సేవ చేస్తాను. నా రెండో ఇన్నింగ్స్‌లో వారిని నిరాశపరచను' అని శివరామకృష్ణన్ అన్నారు.

## తిక్కవానిపాలెంలో ఇండ్లుపట్టాలు పంపిణీ

### ముఖ్యఅతిథిగా మంత్రిచెరుకువాడ శ్రీరంగనాధరాజు హాజరు



పరవాడ : పరవాడ మండలము తిక్కవాని పాలెం, ముత్యాలమ్మపాలెం, వాడచీపురుపల్లి, నాయుడుపాలెం తథితర గ్రామంలో గల సుమారు615ఇండ్లు పట్టాలును గురువారము లబ్దిదారులుకు అందజేసారు, ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు హజరై అయన చేతులు మీదగా పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి భీశెట్టి వెంకటసత్యవతమ్మ , వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, వైసిపి జడ్పిటిసి అభ్యర్ధి పైలసన్యాశిరాజు,వైసిపి జిల్లాప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు,వైసిపి మండలపార్టీ ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, ముత్యాలమ్మపాలెం మాజీసర్పంచ్ బొంది అచ్చిబాబు, మాజీవైస్ ఎమ్ పిపి చింతకాయలముత్యాలుసుజాత,తిక్కాడసత్యనారాయణ,బురదరాజు,బుసఅప్పలరాజు,కూంద్రపు తాతాజీ,మాజీఎంపిటిసి సభ్యులు కూంద్రపుసీతారామయ్య, కోనరామారావు, బంధం నాగేశ్వరరావు,కావలివాసు,గెడ్డం ఉమ యస్ డిసి,స్ధానిక తహశీల్దార్ బివిరాణి,ఎమ్ పిడిఒ హేమసుందర్ ,ఇఒఅర్ డి పద్మజ తథితర్లు పాల్గోన్నారు.



## దివ్యాంగుడికి దివ్యాంగుడు చేయూత



అచ్యుతాపురం : మండలంలో పూడిమడక గ్రామానికి చెందిన దివ్యాంగుడు వాసుపల్లి కాసుబాబుకు తన సొంత నిధులతో దివ్యాంగుడు,శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు నూకరాజు వీల్ చైర్ ను గురువారం అందజేశారు. దివ్యాంగుడైన కాసుబాబు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడని తెలిసి తాను వీల్ చైర్ అందజేశానని నూకరాజు తెలిపారు . దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రేమ , కరుణ చూపాలన్నారు. శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపడు తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరుగు అచ్చిబాబు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం భోగభాగ్యాలు సమకూర్చాలి

### - నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ నివాస్

శ్రీకాకుళం : నూతన సంవత్సరం భోగ భాగ్యాలను జిల్లా ప్రజలకు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను గురు వారం తెలియజేస్తూ నా ప్రియమైన ప్రజలందరికి నూతన సంవత్సరం మంచి ఆరోగ్యాన్ని, క్షేమాన్ని అందించాలని ఆకాంక్షించారు. నూతన ఉత్తేజాన్ని కల్పిస్తూ ప్రతి కుటుంబం ఆర్థికంగా ప్రగతి పథంలో సాగాలని ఆయన పేర్కొన్నారు. 2020 సంవత్సరం కరోనాతో ఇబ్బందులకు గురి అయ్యామని ఆయన పేర్కొంటూ ప్రజల సహకారంతో సమర్ధవంతంగా నివారణకు చర్యలు చేపట్టామన్నారు. వాక్సిన్ వచ్చే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. కుటుంబం యావత్తు ఆరోగ్యంగా ఉన్నప్పుడే నిజమైన సంతోషం లభిస్తుందన్నారు. నూతన సంవత్సర వేడుకలు ఇంట్లోనే కుటుంబ సభ్యుల మధ్య చేసుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలని పిలుపునిచ్చారు. కరోనా నివారణ జాగ్రత్తలు పాటిస్తూ ఇంట్లోనే కుటుంబ సభ్యులు వేడుకలు చేసుకోవాలని సూచించారు. బయటకు వెళ్ళ వద్దని ఆయన కోరారు. నూతన సంవత్సర వేడుకలు రద్దు : జిల్లా కలెక్టర్ కార్యాలయం, క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను రద్దు చేస్తున్నట్లు నివాస్ ప్రకటించారు. కరోనా రెండవ దశ వ్యాప్తిలో ఉందని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు.

# క్యాలండర్ ఆవిష్కరణ



కంచరపాలెం : జివియంసి 51 వ వార్డు పరిధి వేద హెూమ్ కేర్ గ్రూఫ్ ఆఫ్ సంస్థ ఆధ్వ ర్యంలో స్థానిక అప్పయ్య నగర్ సంస్థ కార్యాలయంలో సంస్థ అదినేత బి.హేమా గురువారం క్యాలండర్ అవిష్కరించారు.

ఈ సందర్భంగా సంస్థ సి.ఈ.ఓ బి.కే గోవిందరావు మాట్లాడుతూ లాక్ డౌన్ సమయంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించమని అందులో భాగంగా పేద ప్రజలకి నిత్యవసర వస్తువులు, శానిటైజర్, మాస్క్ లు, పండ్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు సంస్థ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యుటియు డైరెక్టర్ ఎన్.దేవి, పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ ఆలయాలపై దాడులు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ తహసీల్దార్ కి వినతిపత్రం



సింహాచలం : విజయనగరం జిల్లా రామ తీర్థంలో జరిగినటువంటి దుశ్చర్య పైన శ్రీరామ విగ్రహం ధ్వంసం దుండగుల దుశ్చర్యకు నిరసనగా భారతీయ జనతా పార్టీ భీమిలి నియోజకవర్గం 98 వ వార్డు ఆధ్వర్యంలో హిందూ దేవాలయాల పై జరుగుతున్న దుశ్చర్యలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మరియు దేవాదాయ శాఖ మంత్రి వర్యులు దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా హిందూ ఆలయం హిందూ సంస్కృతిని పరిరక్షించే వలసిందిగా చిన్నగదిలి ఎమ్మార్వో ఆఫీస్ లో డిప్యూటీ తాసిల్దార్ శ్రీ సంతోష్ కిరణ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మరియు భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కెఎన్‌పి చక్రవర్తి మరియు 5. 6 .7 .8 ,98, వార్డుల ,కోఆర్డినేటర్ దిలీప్ వర్మ భారతీయ జనతా యువమోర్చా జోనల్ ఇంచార్జ్ మరియు భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి పేరి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో 98 వ వార్డు అధ్యక్షులు గన్నవరం సూర్యనారాయణ ఉపాధ్యక్షులు తాళ్లూరి శరత్ చంద్ర సాయి ఉపాధ్యక్షులు పీతల చిరంజీవి ప్రధాన కార్యదర్శి గోకెడా వెంకటేశ్వరరావు కార్యదర్శి బి.అప్పలనాయుడు 98 వార్డ్ భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షుడు చొప్ప వెంకట్రావు కార్యవర్గ సభ్యులు ఈగల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చోరి కేసులో నిందితుడు అరెస్ట్

### పోలీసుల పనితీరు భేష్... ప్రశంసలు కురిపిస్తున్న ప్రజలు



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంనకు కూతవేటు దూరంలో ఉన్న భోగాపురం గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మి నివాసంలో చోరికి పాల్పడిన నిందుతుడను అరెస్ట్ చేసినట్లు సిఐ నారాయణరావు తెలిపారు . గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భోగాపురం శ్రీ లక్ష్మి నివాసంలో ఇంటికి సేల్స్ మాన్ గా వచ్చి ఇంటిలో ఉన్న ఆమెను మాటల్లో పెట్టి నల్లపూసల దండను, తాడును చోరి చేసిన రాజమండ్రికి చెందిన కండెపల్లి వెంకట దుర్గారావు (సతీష్) అనే నిందుతుడిని అరెస్ట్ చేసి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి. లక్ష్మణరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా 10 గంటలలో చోరి కేసును ఛేదించిన ఎస్ఐ లక్ష్మణరావు, పోలీసుసిబ్బంది పనితీరు భేష్ అంటూ మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# రాముడు విగ్రహం ధ్వంసంపై ఆందోళన



తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : విజయనగరం జిల్లా నెల్లిమర్ల రామతీర్థంలో రాముడు విగ్రహం ధ్వంసంపై చేసిన నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలని బిజెపి మండల అధ్యక్షులు చక్రవర్తి ఆధ్వర్యంలో గురు వారం మాకవరపాలెం తహశీల్దార్ కార్యా లయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే చర్యలు తీసుకోవా లన్నారు. పురాతన దేవా లయాలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు అడిగర్ల రాంబాబు పాల్గొన్నారు.

### రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో రామతీర్థం పుణ్యక్షేత్రంలో

# రాముని విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

**ధర్నా కార్యక్రమం చేపట్టిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు**



విశాఖపట్నం : జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద గురువారం విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు విజయనగరం జిల్లాలోని రామతీర్థం పుణ్యక్షేత్రంలో రాముని విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో గల నాలుగు వందల సంవత్స రాల చరిత్ర కలిగిన శ్రీ రామ తీర్థాలు పుణ్యక్షేత్రం లో గల బోడి కొండ పై ఉన్న శ్రీరామచంద్రమూర్తి మందిరంలో రాముని విగ్రహం ధ్వంసం చేసి రాముని తలను ఖండించి దుండగులు ఎత్తుకు వెళ్లారు. తదుపరి మరుసటిరోజు పక్కనే ఉన్న కోనేటిలో అది లభ్యం కావడం జరిగింది. హిందూ సమాజం ఎంతో పవిత్రంగా భావించే రాముని విగ్రహం విధ్వంసం లాంటి దుశ్చర్యలు ఈ రాష్ట్రంలో జరగడం దురదృష్టకరం. దేశంలో ఉన్న హిందూ సమాజం యొక్క అందరి మనోభావాలను ఇటువంటి సంఘటనలు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయని అన్నారు. ఈ సంఘటన జరిగిన దగ్గరనుండి బోడి కొండపై గల గుడి వద్ద భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు హిందూ బంధువులు అక్కడే ఉండి ఈ సంఘటనను ఖండిస్తూ నిరసన తెలియజేసారు. వారికి కనీస సౌకర్యాలు అయిన మంచినీళ్లు, భోజనం మరియు దుప్పట్లు కొండ పైకి తీసుకువెళ్లనీయకుండా పోలీసు వారు ఇబ్బందులకు గురి చేసారు. కానీ అదే సమయంలో ఎవరైతే విగ్రహం ధ్వంసం చేసారో అటువంటి ద్రోహులపై అధికారులు చర్యలు తీసుకోలేదని, భక్తులను ఇబ్బందులకు గురిచేసిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. భారతీయ జనతాపార్టీ, విశాఖపట్నం ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విధ్వంసానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, ఇటువంటి చర్యలు రాబోయే కాలంలో జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. కె.సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, విజయానంద రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సాగి కాశీవిశ్వనాథ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగపతి రాజా బహదూర్, ప్రసాద్, దామోదర్ యాదవ్, పాలిమేర శ్రీనివాస్, సుజాత, కొప్పల రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వార్డుల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన

## అదనపు కమిషనర్



విశాఖపట్నం : జివిఎంసి పరిధిలోని నాల్గవ, ఐదవ జోన్ లో 47, 63, 64వ వార్డులలో జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు పర్యటించి, 47వ వార్డు కోరమండల్ గేటు, జనతా కాలనీ ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ముఖ్యంగా ప్రాధమిక వైద్యశాలను సందర్శించి మందులు లభ్యత, సిబ్బంది హాజరు, రోగుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వార్డు సచివాలయమును పరిశీలించి సిబ్బంది యొక్క హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను తనిఖీ చేసారు. తదుపరి 63వ వార్డులోని కణితిలోని రోడ్లు, కాలువలను పరిశీలించి, తడి-పొడి చెత్తను సేకరించే పద్దతిని పారిశుద్ధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. రోడ్లను, కాలువలను శుభ్రంచేసి చెత్తను డంపింగు యార్డుకు తరలించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. 64వ వార్డులో గాజువాక తదితర ప్రాంతాలలో పరిశీలించారు. ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి, వాటి నిర్వహణను అడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, రిపేర్లు ఉంటే వెంటనే చేయించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో 47, 63, 64వ వార్డులలో శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఆయా వార్డు శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు ఉన్నత ప్రమాణాలను అందించడంలో తల్లితండ్రులే కీలకం

శ్రీకాకుళం : పిల్లలకు ఉన్నత ప్రమాణాలను అందించడంలో మరియు సత్ప్రవర్తన నేర్పడంలో తలితండ్రుల పాత్ర చాలా కీలకం అని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధార్ పేర్కొన్నారు.

### దేవాలయాల పై దాడులను నియంత్రించే చర్యలు చేపట్టాలంటూ

## బీజేపీ, జనసేన నాయకులు వినతి



చోడవరం తహశీల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ, జనసేన నాయకులు

చోడవరం : రాష్ట్రంలో అనేకచోట్ల హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులను నియంత్రించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరుతూ చోడవరం తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక బిజెపి, జనసేన పార్టీ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇటీవల కాలంలో హిందూ దేవాలయాల పై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆలయాల పైనే విగ్రహాలపై దాడులు జరుగుతుండడం విచారకరమని, తక్షణం రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నల్ల తాతాజీ, మండల ప్రధాన కార్యదర్శి పోతల శ్రీనివాసు, కో కన్వీనర్ ఎర్రం శెట్టి గోపి, బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేవరపల్లి చంటి, జనసేన చోడవరం టౌన్ అధ్యక్షులు జి ములి నాయుడు, చదరం సూర్యనారాయణ, పసుమర్తి లక్ష్మణరావు, సత్యనారాయణ, రావి వరప్రసాద్, రామ జన్మభూమి కమిటీ సభ్యులు కోసర తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ సమాజానికి ఎస్‌బిఐ విరాళం



విశాఖపట్నం : క్లబ్ ఏర్పడిన సందర్భంగా ఎస్‌బిఐ లేడీస్ క్లబ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, విశాఖపట్నం వారు ఇందిరా రంగ రాజన్, డిప్యూటీ జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, విశాఖ పట్నం వారి చేతుల మీదుగా నేడు ప్రేమ సమాజానికి బియ్యం సంచులు మరియు ఇతర కిరాణా సామాగ్రిని విరాళంగా అంద జేశారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు ప్రేమ సమాజం వారు లేడీస్ క్లబ్ కి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ యొక్క మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇచ్చిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే అధీప్‌రాజ్



సబ్బవరం : అక్కా చెల్లెమ్మలు జగనన్న ఇచ్చిన ఇళ్ల పట్టాలు సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి అని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే అదీప్ రాజ్ మండలం లోని అమృత పురం పంచాయతీ లో రాతి చెరువు దగ్గర గురువారం ఇళ్ల పట్టాలు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని 142 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన సభలో మాట్లాడుతూ అక్కా చెల్లెమ్మలు జగనన్న ఇచ్చిన ఇళ్ల పట్టాల సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి అని చెప్పారు వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అలాగే అభివృద్ధి కూడా చేస్తుందని చెప్పారు పాదయాత్రలో ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేశామన్నారు నవరత్న పథకాలు భాగంగా రాష్ట్రం మొత్తం మీద 30,75,755 అక్కా చెల్లెమ్మలకు ఇల్ల పట్టాభిషేకం తీరనున్న పేద వారి సొంత ఇంటి కల తీరనున్నది ఎవరైనా లబ్ధిదారులు ఉన్నట్లయితే నేరుగా సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు మా వైసీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా కులమతాలకతీతంగా పథకాలను అమలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సబ్బవరం ముత్యాలనాయుడు, కొట్టాన రాము, వనం అచ్చమ నాయుడు, తుంపాల అప్పారావు, గవర శ్రీను, మండల సముద్రం, పల్ల కృష్ణ, సింగంపల్లి శ్రీనివాస, బైలపూడి రామారావు, సింగంపల్లి సన్యాస య్య, వడ్డాది అప్పలరాజు, మహిళా నాయకురాలు బంతి కోల పద్మ, సూర్య కళ, ఎంపీడీవో రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### జీవన గతి మార్చిన కరోనా

కరోనాతో అంతా చెడే జరిగిందా అంటే ఈ మహమ్మారి దీవెనలు (బ్లెస్సింగ్స్ ఇన్ డిస్‌గైజెస్) కూడా ఇచ్చింది. శుచిని, శుభ్రతను అలవాటు చేసింది. మరిచిపోతున్న మానవ సంబంధాల మాధుర్యాన్ని మనకందించింది. ఇల్లాలి ఇంటి వంట రుచిని ఆస్వాదించేలా చేసింది. పిల్లలతో హాయిగా గడిపే అనుభవాన్నిచ్చి పెద్దలను తమ బాల్యంలోకి నడిపించింది. జిహ్వాచాపల్యం మాత్రమే తెలిసిన మనకు పోషక విలువల ఆహార అవసరాన్ని బోధించింది. రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వైరస్‌ల నుంచి ఎలా రక్షించబడతామో నేర్పింది.

నేటితో ముగిసిపోతున్న ఏడాదికాలం చరిత్రలో శాశ్వతంగా 'కరోనా' సంవత్సరంగా మిగిలిపోతుంది.2019 చివరిరోజుల్లో చైనాలోని వూహాన్‌లో మొదలైన కొవిడ్- 19 మహమ్మారి ప్రపంచాన్ని ఒక కుదుపు కుదిపింది. సుమారు 18 లక్షల మనుషుల ప్రాణాలను తీసింది. మరో ఐదు కోట్ల మందిని మరణం అంచుదాకా తీసుకుపోయి వదిలేసింది. కరోనా బాధితుల్లో మొదటిస్థానం అమెరికాది కాగా రెండోస్థానం మన దేశానిది.

కరోనా మానవాళికి భారీ నష్టాన్ని కలిగించినా ఈ ఏడాది కాలంలో ఎన్నో మరకలతో పాటు కొన్ని మెరుపులను కూడా సమాజానికి మిగిల్చింది. అభివృద్ధి 'మత్తు'లో మానవాళి సృష్టించిన ప్రకృతి విధ్వంసాన్ని, నాగరికత ముసుగులో సాగుతున్న మన జీవితాల్లోని విశృంఖలత్వాన్ని, జంక్‌ఫుడ్‌ల రుచులకు మరిగిన శారీరక 'వాపు'లోని డొల్లతనాన్ని కళ్ళెదుట నిలిపింది కరోనా. భారతీయ సమాజంలో మనిషి పోయాక పాటించే 'సూత్కం (ముట్టుడు)' మాటున దాగిన ఆరోగ్యసూత్రాలను 'సెల్ఫ్ క్వారంటైన్' ద్వారా సమాజానికి గుర్తుచేసి ఆచార సాంప్రదాయాల గుట్టును విప్పింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) జనవరి ఒకటిన కొవిడ్ వ్యాప్తిపై పరిశోధనల కోసం చైనాకు తొలి బృందాన్ని పంపింది. అనంతరం జనవరి 30న ప్రపంచ దేశాలను హెచ్చరిస్తూ 'హెల్త్ ఎమర్జెన్సీ'ని ప్రకటించింది. మన దేశంలో కరోనా తొలి పాజిటివ్ కేసు కేరళలో అదేరోజు బయటపడింది. వూహాన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థిని జనవరి 23న మన దేశానికి రాగా జనవరి 30న ఆమెకు కరోనా పాజిటివ్ నిర్ధారణయ్యింది. వెంటనే ప్రభుత్వం జనవరి 15 తర్వాత చైనా నుంచి మన దేశానికి వచ్చిన ప్రతి వ్యక్తి 14 రోజులు తమ తమ ఇళ్ళల్లో ఒంటరిగా గడపాలని, కొవిడ్ పరీక్షలు చేయించుకోవాలని ఆదేశించింది.

మార్చి 22న ప్రధాని నరేంద్ర మోదీ మొదటిసారి 14 గంటల స్వచ్ఛంద పబ్లిక్ కర్ఫ్యూను పాటించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. మరుసటిరోజే మార్చి 24 నుంచి మూడు వారాలు దేశవ్యాప్త 'లాక్‌డౌన్'కు ఆదేశించారు. లాక్‌డౌన్‌ను మరో మూడు వారాలు పొడిగిస్తూ ఏప్రిల్ 14న దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు ప్రధాని. కొన్ని మినహాయింపులతో మూడో విడత లాక్‌డౌన్‌ను మే 3న, నాల్గో విడత లాక్‌డౌన్‌ను మే 17న రెండువారాల పాటు పొడిగించారు. జూన్ మొదటివారం నుంచి (కంటెయిన్‌మెంట్ జోన్లు మినహా) లాక్‌డౌన్ ఉప సంహరణను ప్రారంభించింది ప్రభుత్వం. నేటివరకు మన దేశంలో కరోనా పాజిటివ్‌గా నిర్ధారించిన కేసులు కోటి రెండు లక్షలు దాటగా మరణాలు లక్షా నలభై ఎనిమిది వేలకు పైనే.

కరోనాకు ముందే రెండేండ్ల నుంచి మన దేశంలో ఆర్థికమాంద్యం కొనసాగుతూ వచ్చింది. 2017- 18 ఆర్థికవృద్ధి రేటు 7 శాతం కాగా 2020 రెండవ త్రైమాసానికి 4.5 శాతానికి పడిపోయింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అంచనాల ప్రకారం 2021 ఆర్థిక సంవత్సరంలో మన దేశ జీడీపీ వృద్ధిరేటు 1.9 శాతం ఉండవచ్చు. భారత సీపీఐ అంచనా 0.9 శాతం నుంచి 1.5 శాతం మాత్రమే. కరోనా మహమ్మారి దేశంలోని అన్నిరంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. భారత ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైంది. కొన్ని లక్షల కోట్ల నష్టం సంభవించింది. తొలి 21 రోజుల లాక్‌డౌన్‌లోనే మన దేశ ఆర్థికరంగానికి రోజూ 32,000 కోట్ల రూపాయలు నష్టం సంభవించి ఉండొచ్చని అంచనా వేశారు. దేశంలోని 53 శాతం వ్యాపారాలపై కరోనా ప్రభావం పడింది. రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రా, టూరిజం, హెూటల్, సినిమా ఇండస్ట్రీలు ఇప్పట్లో కోలుకోలేనంతగా దెబ్బతిన్నాయి.కరోనాను కట్టడి చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలు, నిర్ణయాలు ఎప్పటికప్పుడు ప్రజలకు ధైర్యం చెప్తూ చేసిన సుదీర్ఘ మీడి యా సమావేశాలు సత్ఫలితాలనిచ్చాయి. కరోనా కేసుల సంఖ్య గానీ, మరణాలు గానీ దేశ సరాసరి లేదా పొరుగు రాష్ట్రాల సరాసరికన్న తెలంగాణలో తక్కువగా నమోదైనాయి.

## ఎమ్మెల్యే గణబాబు కు చెందిన నర్సింహా థియేటర్ పై చర్యలు తప్పవు

**- ఎంపీ విజయసాయిరెడ్డి**





ములగాడ : పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబుకు చెందిన నరసింహా థియేటర్ ప్రభుత్వ స్థలంలో నిర్మించారని దానిపై చర్యలు తప్పవని రాజ్యసభ సభ్యులు, వైకాపా నేత విజయసాయిరెడ్డి హెచ్చరించారు. గురువారం పశ్చిమ నియోజకవర్గం శ్రీహరి పురం లో నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో విజసాయిరెడ్డి మాట్లాడుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని గోపాల్పట్నం ఏరియాలో నిర్మించిన నరసింహా థియేటర్ జిల్లాపరిషత్ కు చెందిన స్థలమని, దానిని ఎమ్మెల్యే గణబాబు అక్రమించుకొని థియేటర్ కట్టారని అన్నారు. ప్రభుత్వం నకు చెందిన స్థలాన్ని అక్రమించుకున్నవారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని తక్షణమే ప్రభుత్వ స్థలంలో కట్టిన థియేటర్ పై చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఇదిలావుండగా దీనిపై ఎమ్మెల్యే గణబాబు స్పందించారు. తనపై విజసాయిరెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి అని అన్నారు. ప్రభుత్వ స్థలాన్ని అక్రమించుకోలేదని, నరసింహా థియేటర్ నేను పుట్టక ముందు నిర్మించిందని అన్నారు. 1940లో మా తాతగారు ఎస్టేట్ వారికి నజరానా కట్టి స్థలాన్ని తీసుకున్నామని, 1940లో మొదలుపెట్టి 1946లో పూర్తి చేశామని అన్నారు. అప్పట్లో ఎస్ వి ఎల్ ఎన్ థియేటర్ గా సింహాచలం రైల్వే స్టేషన్ కు దగ్గరలో ఏర్పాటైందని అన్నారు. అప్పట్లో ఉన్న పాత సినిమహల్ లో ఇదొకటి అని అన్నారు. తన పేరే పూర్తిగా తెలియని విజయసాయిరెడ్డి, ముందు అన్ని విషయాలు పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదివి నట్లుందని, విజయసాయిరెడ్డి కి పూర్తిగా అవగాహన లేదని వీడియో ద్వారా వివరణ ఇచ్చారు.

## సీబీఎస్ఈ పరీక్షల షెడ్యూల్ విడుదల

**వెల్లడించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి**

దిల్లీ: సీబీఎస్ఈ బోర్డు పరీక్షల షెడ్యూల్‌ను కేంద్రం విడుదల చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ఈ పరీక్ష తేదీలను కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ గురువారం సాయంత్రం ప్రకటించారు. మే 4 నుంచి జూన్ 10 వరకు సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మార్చి 1 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని స్పష్టంచేశారు. జూలై 15న పరీక్షా ఫలితాలు విడుదల చేయనున్నట్టు మంత్రి వెల్లడించారు. పరీక్షల డేట్ షీట్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్టు చెప్పారు. విద్యారంగంపై కొవిడ్-19 తీవ్ర ప్రభావం చూపడంతో పాటు తాజాగా కొత్త స్ట్రెయిన్ కలకలం నేపథ్యంలో ఈ పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. అనేకమంది విద్యార్థులు సీబీఎస్ఈ పరీక్షలను వాయిదా వేయాలని మంత్రిని ట్విటర్ వేదికగా అభ్యర్థించారు. పరీక్షలపై సన్నద్ధతకు సమయం ఇచ్చేలా మే నెలలో ఈ పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ సరిగా లేకపోవడంతో ఆన్‌లైన్ తరగతులు సరిగా జరగడంలేదని విద్యార్తులు వాపోయారు. దీంతో విద్యార్థుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రమంత్రి డాక్టర్ రమేశ్ పోఖ్రియాల్.. మే 4 నుంచి సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం 6గంటలకు ట్విటర్ లైవ్‌లో మాట్లాడిన మంత్రి.. ఈ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఉపాధ్యాయులు,

తల్లిదండ్రులు, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మామూలుగా అయితే, సీబీఎస్ఈ విద్యార్థులకు జనవరిలో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరిలో పరీక్షలు ప్రారంభమై మార్చితో పూర్తవుతాయి. కానీ కరోనా నేపథ్యంలో 2021 ఏడాదికి గాను మూడు నెలలు ఆలస్యంగా ఈ పరీక్షలు ప్రారంభమవుతుండటం గమనార్హం.

## రజనీ అభిమానులకు మోహన్‌బాబు విన్నపం



హైదరాబాద్: తన ఆరోగ్య పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ప్రారంభించి రాజకీయాల్లోకి రావాలని అనుకోవటం లేదని స్టార్ హీరో రజనీకాంత్ తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన అభిమానులు తీవ్రంగా నిరాశపడ్డారు. అయితే, రజనీ వయసు, ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని సరైన నిర్ణయం తీసుకున్నారని, ఆయన శ్రేయోభిలాషులు అభిప్రాయపడుతున్నారు. తాజాగా ఆ జాబితాలోకి విలక్షణ నటుడు మోహన్‌బాబు కూడా చేరారు. రజనీ-మోహన్‌బాబు స్నేహం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రజనీ రాజకీయాల్లో వెనకడుగు వేయటంపై మోహన్‌బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. "రజనీకాంత్ నాకు అత్యంత ఆత్మీయుడన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆయన ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా రాజకీయాల్లో రావటం లేదని ప్రకటించారు. ఒక రకంగా తను రాజకీయాల్లో రాకపోవటం అభిమానులందరికీ బాధే. అయినప్పటికీ ఒక స్నేహితుడిగా తన ఆరోగ్యం గురించి పూర్తిగా తెలిసిన వ్యక్తిగా ఇదే మంచి నిర్ణయమని నమ్ముతున్నా. నా మిత్రుడితో ఎన్నో సందర్భాల్లో చెప్పాను. 'నువ్వు చాలా మంచివాడివి. చీమకు కూడా హాని చేయవు. వన్ ఆఫ్ ది గ్రేటెస్ట్ పర్సన్. నీకూ, నాకు రాజకీయాలు పనికిరావు. ఎందుకంటే మనం ఉన్నది ఉన్నట్లు నిక్కచ్చిగా మాట్లాడతాం. ఎవరికీ ద్రోహం చెయ్యం. డబ్బులిచ్చి ఓట్లు.. సీట్లు.. కొనలేం. ఇక్కడ ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మకూడదో తెలియదు. రాజకీయాల్లోకి రానంతవరకూ మంచివాడన్న వాళ్లే, ఆ తర్వాత చెడ్డవాడంటారు. రాజకీయం రొచ్చు.. బురద.. అది అంటుకోకుండా నువ్వు రాకపోవడమే మంచిదైంది. రజనీకాంత్ అభిమానులందరూ ఆయనంత మంచివాళ్లు. మీరందరూ సహృదయంతో నా మిత్రుడి నిర్ణయాన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తూ.. - మీ మోహన్‌బాబు" అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## హిందూ దేవాలయాలకు రక్షణేది

**ఎమ్మెల్సీ మాధవ్**



అనకాపల్లి : రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వంలో హిందూ దేవాలయాలకు రక్షణ లేదని ఎమ్మెల్సీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ్ పేర్కొన్నారు. విజయనగరంలో సుప్రసిద్ధ శ్రీ రామ తీర్థాలు పుణ్యక్షేత్రంలో రాముని విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి గురువారం తిరుపతిలో ధర్నా నిర్వహించారు. మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మిషనరీ లకు సహకరిస్తూ హిందూ దేవాలయాల విధ్వంసానికి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. దీని పై పొరాడేందుకు వెళ్తున్న బిజెపి నాయకులు కార్యకర్తలు పోలీసులు అడ్డుకోవడం సమంజసం కాదని ఖండించారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్మోర్చా నాయకులు గంగ పాము నాగేశ్వరరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోలపర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పది ఎకరాల్లో బలిఘట్టంలో లేఅవుట్ సిద్ధం

**- జగనన్న కాలనీలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గణేష్, సబ్ కలెక్టర్ మౌర్య**
**- సుబ్బారాయుడు పాలెంలో గణేష్ కాలనీ పేరుతో శంకుస్ధాపన**



నర్సీపట్నం : లబ్ధిదారులు డిమాండ్ మేరకు బలిఘట్టంలోని ఇప్పటికే ఏడు ప్రదేశాల్లో ఇళ్లను 500 మందికి పైగా పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం తెలిపారు. మరో పది ఎకరాల ను ఒక ఫ్లాట్ గా తీసుకొని 500 కంటే పైగా ఎక్కువ మంది ఒకే స్థలంలో నివాసాలు ఉండే విధంగా పెద్ద కాలనీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. గురువారం బలిఘట్టంతో పాటు సుబ్బారాయుడు పాలెం లో పట్టాల పంపిణీ అభిషేకానికి ఆయన హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.... లబ్ధిదారులకు ఏడో తేదీ లోపు పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ....... అర్హులైన వారు ఎవరైనా ఉంటే ఖచ్చితంగా అన్యాయం జరగదని అన్నారు. మరో 90 రోజుల్లో ప్రక్రియలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని వారందరికీ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సుబ్బారాయుడు పాలెం లో కాలనీ ఇళ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, బొడ్డేపల్లి , నర్సీపట్నం బలిఘట్టం ప్రాంతాలకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.



## ప్రతీ పేదోడి సొంత కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే

**పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ**



కొయ్యూరు : ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం కొయ్యూరు మండలంలో రావణాపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. చింతపల్లి ఏపిడి రవీంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రావణాపల్లి గ్రామంలో 74 మందికి, నల్లగొండ గ్రామంలో 38 మందికి పట్టాల పంపిణీ కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత పాలనలో ఏ ప్రభుత్వం కూడా పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయలేదని, కానీ నేడు ముఖ్యమంత్రి జగనన్న నవరత్నాల్లో భాగంగా నేడు ప్రతి పేదవాడికి ఇళ్ల పట్టాలు ఇచ్చి వారి కల సాకారం చేశారన్నారు. అలాగే గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చారన్నారు. అర్హుడైన ప్రతి పట్టా రైతుకి రైతు భరోసా కల్పించామన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రతి గ్రామానికి రోడ్లు వేసిన ఘనత వైయస్సార్ పార్టీకి దక్కుతుందన్నారు. అనంతరం రావణాపల్లి గ్రామంలో లేఅవుట్ చూసి ఆనందం వ్యక్తం చేశారు. జగనన్న ఎన్నికల మేనిఫెస్టోను, పవిత్ర గ్రంథంగా భావించి, అందులో పొందుపరిచిన సంక్షేమ పథకాలను నేడు నెరవేరుస్తునందుకు చాలా సంతో షంగా ఉందన్నారు. మహిళల అమ్మఒడి, చేయూత, ఆసరా, విద్యాదీవెన వంటి కార్యక్రమాలు చేపట్టారు. పూర్తిస్థాయిలో ప్రతి గిరిజనులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదో కార్యకర్తలు తెలుసు కోవా లన్నారు. బుదరాళ్ల గ్రామంలో 663 మందికి, యూ. చీడిపాలెం 259 మందికి పట్టాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరిందన్నారు. అంతకు ముందు చింతలపూడి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి రైతు పండిన పంటను రైతు భరోసా కేంద్రానికి తీసుకువచ్చి పండించిన పంటకు మంచి గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులు గతంలో కష్టపడి పండించిన పంటను దళారులకు ఇచ్చి మోసపోయారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్ రైతుల పట్ల ఆలోచించి, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులు నేరుగా వారి ఖాతాల్లోకి సొమ్ము చేరే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద ముందుగా ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు, ధాన్యం కొనుగోలు చేసిన పది రోజుల్లోనే వారి ఖాతాల్లోకి సొమ్ము వేతన జరుగుతుందన్నారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు జగనన్న ప్రభుత్వం వన్ చేస్తున్నందుకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గెలిచి జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు. అనంతరం సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు సుమర్ల సూరిబాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఇంటి కల నేడు నెరవేరింది అన్నారు. కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గజ్జయ దొర మాట్లాడుతూ నవరత్నాలు భాగంగా, ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నేడు జరగడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హలియారాణి, వైసిపి నాయకులు బడుగు రమేష్, జల్లి బాబులు, అప్పన వెంకట రమణ, సుధాకర్, వారా నూకరాజు, గాడి సత్తిబాబు, కొప్పు రాజులమ్మతో పాటు హౌసింగ్ ఈఈ బాబు, డిపిఎం కె.సత్యనాయుడు, ఏపిఎం రాజబాబు, ఎంపిడిఒ మేరీరోజ్, తహశీల్దార్ శ్రీధర్, ఎఒ కృష్ణవేణి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



# ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం లో 'పేదలందరికి ఇళ్లు'



పాడేరు : పాడేరు మండలం కుజ్జలి పంచాయతీ గ్రామం లో గురువారం పాడేరు స్థానిక తాహశీల్దార్ వి.ప్రకాశరావు అధ్వర్యాన గ్రామ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాడేరు శాసన సభ్యులారు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. కుజ్జలి పంచాయతీ లో 17 మంది లబ్ధిదారులు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి లబ్ధిదారుల తో మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఇల్లు కట్టుకోటానికి ఆప్షన్స్ ఇచ్చారు. 1. ప్రభుత్వం ఇచ్చే ధనం తో మీరే కట్టుకుంటారా 2. ప్రభుత్వం మెటీరియల్ ఇస్తే కట్టుకుంటారా 3.ప్రభుత్వమే కట్టి ఇవ్వాలా ఈ ఆప్షన్స్ ఏ ఆప్షన్ కోరుకుంటారని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఒక లబ్ధిదారు పాంగి భాగ్యలత మాట్లాడు మాకు ఇల్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నాము. ఎంతోమంది ఇల్లు ఇస్తామన్నారు కాని ఇవ్వలేదు దేవుడి కిచాలా ప్రార్థన చేసేను జగనన్న దేవుడిలా నాకు ఇంటి స్థలం ఇచ్చేరు అని ఆమె కన్నీటితో చెప్పారు. అనంతరం వంతాడపల్లి పంచాయతీ లో నలుగురకు 4 ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్.వి.రమణ పాల్గొన్నారు.

# ఘనంగా పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

## పాల్గొన్న ఎమ్మెల్యే, డిఈఓ పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు



క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, డిఈఓ, పిఆర్‌టియు నాయకులు

నర్సీపట్నం : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పి ఆర్ టి యు ముందుగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు డి గోపీనాథ్ తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ తో పాటు డీఈవో లింగేశ్వర రెడ్డి ఆర్వీఎం పీవో మల్లికార్జునరావు నర్సీపట్నం పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు వరాహ నాయుడు, రమేష్, కోట ఉరట్ల అధ్యక్ష కార్యదర్శులు హరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. ట్రాన్స్ఫర్ విషయంలో, ప్రమోషన్ల విషయంలోనూ రాజీ లేకుండా ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.

# అంగన్వాడీలకు అమ్మఒడిని వర్తింపజేయాలి

## ఎమ్మెల్యే కు అంగన్వాడీఅసోషియేసన్ (ఏఐటీయూసీ)వినతి

## అర్హులైన వారికి ఇళ్లు స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్



నర్సీపట్నం : అంగన్వాడీ కార్యకర్తలు కు అమ్మ ఒడి ని వర్తింపజేయాలి అని అంగన్వాడీఅసోషియేసన్ (ఏఐటీయూసీ)జిల్లా అధ్యక్షుడు యమ్ అప్పలరాజు ఎమ్మెల్యే కు వినతి పత్రం సమర్పించారు. వేములపూడిలో పట్టాలు పంపిణీ కార్యక్రమంలో... నర్సీపట్నం ప్రాజెక్ట్ కార్యకర్తలు తో కలిసి సమస్యలు తెలిపారు. పేదవారి పరిస్థితి గమ నించి వారికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు.అమ్మ ఒడి విషయం పై ఖచ్చితంగా డిఈఓ తో మాట్లాడండి అని కోరారు. రూరల్ ప్రాంతం లో పాలూ సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా పరిశీలన చేయాలి అని కోరారు. ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సానుకూలంగా స్పందిస్తూ సమస్య పై పూర్తి సమాచారం ఇస్తాం అన్నారు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి జి.ఆశా జ్యోతీ, దేముడమ్మ,రేవతి జిల్లా కార్యవర్గ సభ్యులు వరహాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శోభన్‌బాబు సేవా సంఘం వార్షికోత్సవం



సుబ్బారాయుడు పాలెం లో శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

గోపాలపట్నం : కవికి కళాకారుడికి మరణం ఉండదని శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నంద వరపు సోములు అన్నారు అన్నారు గోపాల పట్నం లో ఏర్పాటుచేసిన శోభన్ బాబు స్మారక సభలో సోములు మాట్లాడు ఆంధ్రుల అందాల నటుడు శోభన్ బాబు మరణించి నేటికీ 12 సంవత్సరములు అవుతుందని ఈ సందర్భంగా ఆయనను మరోసారి స్మరించుకుందాం అన్నారు ముందుగా శోభన్ బాబు చిత్రలహరి క్యాలెండర్ ను అభిమాను లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొరకళరామదాసు చందుసుబ్బారావు బండారుత్రినాథ్ రాపేటి గంగునాయుడు కోనవెంకట్రావు నూకరాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రామతీర్థం దుర్ఘటనపై బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



గాజువాక : విజయనగరం జిల్లా నెల్లిమర్ల రామతీర్థంలో 400 సం.ల చరిత్ర గల శ్రీ రాముని శిరస్సును దుండగులు ద్వంసంచేసిన దానిపై బీ.జే.పి రాష్ట్ర అధ్యక్షులు సోము.వీర్రాజ , జిల్లా అధ్యక్షులు రవీంద్ర పిలుపుమేరకు గురు వారం గాజువాక తహశీల్దారు ఆఫీసు ఎదుట గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి. నరసింగరావు ఆద్వర్యంలో నిరసన, దర్నా చేశారు.

కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ రామతీర్థంలో శ్రీరాముని విగ్రహాన్ని ద్వంసం చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టుకొని అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని, నూతన రాముని విగ్రహాన్ని వెంటనే ఏర్పాటుచేయాలని, తరచూ హిందూ దేవాలయాలపై దాడులకు బాధ్యతలహించి దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి.శ్రీనివాస్ వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేసారు. గాజువాక బీ.జే.పి తరపున నిరసన దర్నా చేసి గాజువాక డిప్యూటీ తహసీల్దారుకి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు గోలి.శంకరరావు, డా.గొర్లె సత్యనారాయణ, సిరసపల్లి.నూకరాజు, డా.శేషుప్రసాద్, నాగేశ్వరరావు, రమణా రావు, బొండా.యల్లాజీ ,పావని, వర్రి.లలిత, జిలకర్ర.భువనేశ్వరి,రోహిణి, తాతారావు, బొండా.శ్రీదేవి, సూరిబాబు,కృష్ణంరాజు, పుష్పలత,రామూనాయుడు,కృష్ణ, రామ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఒడియా బ్రాహ్మణులకు చేయూత నిచ్చిన

## 32 వార్డ్ తెలుగుదేశం అభ్యర్థి పంపాల రాజ్యాలక్ష్మీ



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల గత సంవత్సరంగా కాలంగా పింఛన్లు, రేషన్ రాకపోవడం మరియు ఇంటి పెద్ద మరణం, మానసిక వికలాంగులైన కుమార్తెతో జీవనం సాగిస్తున్న అల్లిపురం చెరువుగట్టు కు చెందిన ( బసంతి నాయక్ అనే మహిళను 32 వ వార్డు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థి ప్రంపాల రాజ్యలక్ష్మి 2 నెలలకు సరిపడు 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరిగింది. అదేకాక సచివాలయం సభ్యులతో మాట్లాడి ఆమెకు మరియు మానసిక వికలాంగుల కోటలో ఆమె కుమార్తెకు సదరన్ చేయించి పింఛన్లు వచ్చేలా చర్య తీసుకుంటాని, పింఛన్లు వచ్చే వరకు ప్రతి నెల రేషన్ అందిస్తానని పంపాల రాజ్యలక్ష్మి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఓబిడబ్ల్యూఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ పాత్రో 32 వార్డు తెలుగుదేశం నాయకులు అల్లిపిల్లి అప్పారావు గారు, ప్రసాద్ మాస్టర్, ధర్మేష్, ఆర్టీసీ శ్రీను, ఝాన్సీ రాణి, రవనమ్మ తదితరలు పాల్గొన్నారు. కారోనా సమయంలో ఓబిడబ్ల్యూఏ చేసిన సామాజిక కార్యక్రమలను ఆమె మెచ్చుకొన్నారు. ఓబిడబ్ల్యూఏకు ఎటువంటి సహాయం కావాలన్నా నేను ఉన్నానని హామీ ఇచ్చారు. నాకు అన్ని విధాలుగా సహకరిస్తున్న 32 వార్డు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు.

### వచ్చే నెల 15లోగా ఆర్ఓ ఎఫ్ ఆర్ ప్రక్రియ పూర్తి చేయండి



పాడేరు : వచ్చే నెల 15వ తేదీలోగా అటవీ హక్కు పత్రాల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డా. వెంకటేశ్వర్ సలిజామాల ఆదేశించారు. గురు వారం ఐటిడిఏ కార్యాలయంలో నుంచి 11 మండల తాసిల్దార్ లు. వి ఆర్ వో లు. సర్వేయర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# పలకా రవి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి జన్మదినోత్సవ సందర్భంగా పలకా మిత్రమండలి సభ్యులు ఆద్వర్యంలో స్దానిక లెప్పర్సీ కోలనీలో ప్రజలకు బట్టలు, పండ్లు, పంపిణీ చేసారు. కార్పోరేటర్ అభ్యర్ధి పలకా యశోధ, మాజీ కౌన్సిలర్లు, పాలమరశెట్టి మురళీ కృష్ణ, పలకా వరలక్ష్మి, బొబ్బిలి గోవింద్, ముఖ్య అతిధులుగా పాల్గొని, వీటిని పంపిణీ చేసారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పలకా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరుతో పలకా రవి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందన్నారు. పుట్టిన రోజును పురస్కరించుకుని, గురువారం అబాగ్యులైన లెప్పర్సీ వ్యాది గ్రస్తులకు వీటిని పంపిణీ చేయడం అబి నందనీయమన్నారు. ఆడంబరాలకు పోకుండా, సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు నిర్వహించుకుంటున్నా పలకా రవి అందరికీ ఆదర్సంగా నిలిచారని కొనియాడారు.

ఆయన ఆద్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు ముందు ముందు జరగాలను భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో మార్కొండేయులు, శత గోపురం క్రాంతికుమార్, పర్రి సురేష్, పోలవరం ప్రభాకర్, పోలవరం లోకేష్, పలకా రవి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

## ఎంఈఓ సిఆర్ కె దేవరాయల్



అచ్యుతాపురం : విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని ఎంఈఓ సిఆర్ కె దేవరాయల్ అన్నారు . మండలంలో పూడిమడక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందిన జె మురళి మోహన్ దంపతులను ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ మురళి మోహన్ 35 సం . సర్వీసులో 25 సం॥లు ఏజెన్సీలో సేవలు అందించడం పట్ల ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, ఏపీటీఎఫ్, డిటిఎఫ్ నాయకులు వి శ్రీలక్ష్మి, సుభాషిణి, సూర్యలక్ష్మి , పి రేఖ, జి ఎస్ ప్రకాష్ , మొబీనా బేగం, మోటూరు త్రినాథస్వామి, మారిశెట్టి వెంకటప్పారావు, బి వెంకటేశ్వరరావు, ధోని నూకరాజు, సిఆర్ పి లు, ఎంఆర్ సి సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో ఘనంగా ముగిసిన భాషోత్సవాలు



చోడవరం : పట్టణంలోని విద్యావనరుల కేంద్రంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న భాష ఉత్సవాలు గురువారం తో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ పి అచ్యుతరావు, మండల నోడల్ అధికారి జి జే సుందర్ సింగ్ తదితరులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ మాతృ భాష తెలుగుతోపాటు ఇంగ్లీషు, హిందీ భాషల పైన పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పి కె వి ఎం నాయుడు , ఉపాధ్యాయులు రవిశంకర్, దొర, రమణి, లక్ష్మీ, జగదాంబ, తదితరులు పాల్గొన్నారు.

### పి.ఎస్.పేట లక్ష్మీ గణపతి ఆలయంలో

# యాగశాల, ఆధ్యాత్మిక మండప శంకుస్థాపన

**- ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదగా నారాయణ సేవా భవనం ప్రారంభం**



పి.ఎస్ పేట లక్ష్మీ గణపతి ఆలయంలో యాగశాల శంకుస్థాపన చేపడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ సత్యవతి




సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పక్కన అనకాపల్లి ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు

చోడవరం : మండలంలోని పి ఎస్ పేట గ్రామం, బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ గణపతి ఆలయంలో యాగశాల, ఆధ్యాత్మిక మండప శంకుస్థాపన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి ఫౌండేషన్ చైర్మన్ పుట్రేవు శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి ఎంపీ డాక్టర్ బిశెట్టి వెంకట సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ముఖ్య అతిథులుగా పాల్గొని యాగశాల, ఆధ్యాత్మిక మండపాన్ని శంకుస్థాపన నిర్వహించి, నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ లక్ష్మీ గణపతి కళా మందిరం, నారాయణ సేవా భవనం ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి చిత్రపటాలను బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళావేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సరిపల్లి నర్సింగరావు, ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరులు పప్పల రమణ మూర్తి, జయ దేవ్, వైసిపి నాయకులు ఏడువాక సత్యారావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింహ రావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకట్రావు, ఉప్పల బాబు, ఓరుగంటి నెహ్రూ, సకల సూరిబాబు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రవి మాష్టారు పదవీ విరమణ



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన రవి మాష్టారు బుధవారం పదవీ విరమణ చేసారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రవి మాష్టారు ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యం.వి.రమణ,మాజీ ఎం.పి.పి, డిసిసిబి డైరెక్టర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా, అన్నవరం దేవస్థానం ఏఈవో భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన రవి మాష్టారు మాట్లాడుతూ ఇంత కాలం నన్ను ఎంతో ఆదర అభిమానము లతో చూసిన మీ అందరికీ పేరు పేరు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

### సీఎం జగన్ మోహన్ రెడ్డి చొరవతో

# మత్స్యకారుల కల నెరవేరుతున్న వేళ

### ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు



అచ్యుతాపురం : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చొరవతో పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణంతో...

మత్స్యకారుల కల నెరవేరుతున్నదని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) అన్నారు. గురువారం ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికై పూడిమడకలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పట్ల మత్స్యకారులు జగనన్నకు జేజేలు పలుకుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం

**- చెట్టు పల్లి గ్రామంలో బాధితులకు భరోసా ఇచ్చిన సబ్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య**
**- పార్టీ కార్యాలయంలో బలిఘట్టం వాసులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గణేష్**

నర్సీపట్నం : పేదల అందరికీ న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. చెట్టుపల్లి గ్రామాల్లో పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలంలో నిల్చోబెట్టి పట్టాలను పంపిణీ చేశారు. వేములపూడి లో సభ విజయవంతం గా జరిగింది. ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే కు ఘన స్వాగతం ఏర్పాట్లను లోవరాజు ఏర్పాటు చేశారు. చెట్టు పల్లి గ్రామంలో కొంతమంది తమకు ఇల్లు కేటాయింపు లో మార్పులు చేర్పులు జరిగాయని... అన్యాయం జరిగిందని.... ఆరోపించారు దీనికి సంబంధించి అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య వారికి హామీ ఇచ్చి కార్యాలయానికి రమ్మని కోరారు.





ఎమ్మెల్యేకు ఆశావర్కర్లు, మోడల్ స్కూల్ సిబ్బంది, వేములపూడి గ్రామస్తులు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు, ఎంపీడీవో తో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు రూరల్ పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, గుడివాడ లోవరాజు,బి. నరసింహ మూర్తి రమణ మాస్టారు, చెట్టుపల్లి నానాజీ, గురొందొరపాలెం మాజీ సర్పంచ్, బంగారయ్య పేట దత్తుడు ,అమలాపురం శీను తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందు ఎమ్మెల్యే తమ పార్టీ కార్యాలయం వద్ద బలిఘట్టంకు చెందిన సుమారు 20 మంది నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసే కార్యక్రమం పై దృష్టి సారిస్తానని 17వ వార్డు మాజీ కౌన్సిలర్ స్వామి నాయుడు కి మాట ఇచ్చారు. పేదలకు భరోసానిచ్చారు. సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

గొలుగొండ : మండలంలో సాలికమల్లవరం పంచాయతీలో వెంకటాపురం, పొగచెట్లపాలెం, మల్లవరం గ్రామాల్లో పశువులకు, గొర్రెలు, మేకలకు వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. ఈ మందుల వల్ల మేకలు, గొర్రెలు కడుపులో నులిపురుగులు పెరగకుండా అరికట్టేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ చలికాలం వచ్చే వ్యాధులకు ఈ మందు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జక్కు అప్పలస్వామి నాయుడు, పెదిరెడ్ల అప్పలనాయుడు, శ్రీరాన శ్రీను, వెటర్నరీ అసిస్టెంట్ రమేష్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### శుభ్రత లేని రైతుబజార్‌కు

# ఐదువేలు జరిమానా



గోపాలపట్నం : పరిశుభ్రత లేనందుకు తడి పొడి చెత్త వేరుచేస్తూ చెత్త డబ్బాలు ఏర్పాటు చేయలేనందుకు, రైతు బజార్ ప్రాంగణంలో పరిశుభ్రత పాటించకపోవుట వలన అలాగే రైతు బజార్ లో సులబ్ కాంప్లెక్స్ పరిశుభ్రంగా లేని కారణంగా జీవీఎంసీ ఆరవ జోన్ ఏఎమ్ హెచ్ ఓ లక్ష్మీతులసి జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ఐదు వేల రూపాయల జరిమానా విధించారు స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గోపాలపట్నం రైతుబజార్ ను ఏఎమ్ హెచ్ ఓ లక్ష్మీ తులసి జీవీఎంసీ సిబ్బందితో కలిపి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బజార్లో ఎక్కడకూడా శుభ్రతలేదని చెత్తను ఎక్కడబడితే అక్కడ తగలబెడుతున్నారు ఈ చెత్తను తడి పొడి చెత్త గా వేరుచేసి రైతు బజార్ ప్రాంగణంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన డస్ట్ బిన్ లో వేయాలని అలా కాకుండా రైతు బజార్ ఆవరణ లోనే తగలబెడుతున్నారు ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోవడంతో కమిషనర్ ఆదేశాలమేరకు గోపాలపట్నం రైతు బజారు కి ఐదు వేల రూపాయల జరిమానా విధించడమైనదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో

ఏఎమ్‌హెచ ఓ లక్ష్మితులసి తో పాటు వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ త్రినాథ్ జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా....!

**కాఫీ కి కనీస మద్దతు ధర ప్రకటించాలి - అపెక్స్ కమిటీ ఉందా లేదా?**
**- 89 జీవో ఎందుకు బాక్సైట్ తవ్వడం కోసమేనా - మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్**



పాడేరు : రాష్ట్రం లో ప్రభుత్వం ఉందా లేదా ఇప్పటివరకు కాఫీ మద్దతు ధర ఎందుకు ప్రకటించలేదని, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గురువారం పాడేరు తన క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు ఈ విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. విశాఖ ఏజెన్సీలో పదివేల టన్నులు కాఫీ ఉత్పత్తి అవుతుందని ఒక లక్షా ఏభై వేల రైతులు ఉన్నారని ఒక లక్ష యాభై రెండు వేల ఎకరాలు కాఫీ ఉందని అన్నారు దీనిని జిసిసి ద్వారా కొనుగోలు చేసేది 1500 టన్నులు మాత్రమేనని అన్నారు అసలు అపెక్స్ కమిటీ ఉందా లేదా ఉంటే గిరిజన రైతులు అంటే ఈ ప్రభుత్వానికి ఎందుకు ఇంత చిన్న చూపు గత ఏడాది కనీస దర 140 రూపాయలు ప్రకటించారు ఈ ఏడాది ప్రకటించడం ఎందుకు లేదని ఆయన అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న గిరిజనులకు ఇల్లు పట్టాలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మీసేవ ద్వారా అప్లికేషన్ పెట్టుకున్నప్పటికీ ఇల్లు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తప్పు పట్టారు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు కొనసాగించాలని అన్నారు గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ప్రకటించాలని గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు 100% గిరిజనులకే ఇచ్చేవిధంగా నోటిఫికేషన్ లో పొందుపరచాలని జీవో నెంబర్ 3 విధిగా అమలుకై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని జీవో నెంబర్ 3 చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గిరిజన ప్రాంతంలో అమ్మఒడి పథకం లో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు గిరిజన ప్రాంతంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ వెంటనే చేయాలని కేజీహెచ్ ఎస్టి సెల్ ద్వారా కేజీహెచ్ లో లేని మందులు గిరిజన రోగులకు ప్రైవేట్ నుంచి మందులు తెచ్చి ఎస్ టి సెల్ ద్వారా ఇచ్చేవారని నేడు ఆ పరిస్థితి లేదని దానిపై అధికారులు చొరవ చూపాలని అన్నారు 10,000 ఆదాయం ఉంటే తెల్ల రేషన్ కార్డులు తొలగిస్తారా ఇది చాలా దుర్మార్గపు చర్య అని అన్నారు జీవో నెంబర్ 89 ఆంతర్యం ఏమిటి బాక్సైట్ తవ్వడం కోసమేనా కమిటీ ఎందుకు రస్ ఆల్ కైమతో బాక్సైట్ తవ్వడం కోసమేనా ఈ కమిటీ గిరిజనుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఈ ప్రభుత్వానికి తప్పదన్నారు. గతంలో పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి సి పి ఎస్ రద్దు చేస్తామన్నారు.

ఇప్పటివరకు దాని మాటే లేదన్నారు కరోనా కష్టకాలంలో జి ఎన్ ఎం లకు తీసుకొని వారిని ఆరు నెలల వరకు కొనసాగిస్తామని చెప్పి నాలుగు నెలల్లోనే తీసివేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు వీరిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వెంటనే కాఫీ మద్దతు ధర ప్రకటించక పోతే భారీ ఎత్తున ఆందోళన తప్పదని మాజీ మంత్రి కీడారీ శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శెట్టి లక్ష్మణుడు, బాకూరు వెంకటరమణ, సుబ్బారావు, ప్రేమ్ కార్, కే పద్మ, పాండురంగ స్వామి, వెంకట్రావు, గ్యణ ప్రకాష్, కామేశ్వరరావు, మహేశ్వరి, శ్యామ్ సూర్యకాంతం సత్యవతి సత్యనారాయణ రమ శేషు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరాముని విగ్రహం ధ్వంసం చేసిన

# దుండగులపై చర్యలు తీసుకోవాలి

కొయ్యూరు : విజయనగరం జిల్లా నెర్లిమర్ల మండలం రామతీర్థంలో శ్రీరాముని విగ్రహం ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపుమేరకు కొయ్యూరులో నిరసన తెలిపారు. దేవాలయాలను ధ్వంసం చేయడం బాధకరమన్నారు. శ్రీరాముని విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల జెడ్పీటీసీ అభ్యర్థి కూడా నూకరాజు, కొయ్యూరు మండల బిజెపి అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, బిజెపి మండల నాయకులు ఎన్.సత్తిబాబు, గాలి దేముడు, ప్రసాద్, రాంబాబు, ఎస్.వీరబాబు, శరభయ్య, ఆర్.చంద్రరావు, కొర్రు నూకరాజు, మంగతల్లి, ఎల్.రాజారావు పాల్గొన్నారు.

# విశాఖ నగరంలో 1,80,000 మందికి ఇళ్ల పట్టాలు











**మొదటి పేజీ తరువాయి**

ఉంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్న పేదలకు సొంతింటి కల సాకారమైంది. రాష్ట్రంలో ఇళ్లు లేకుండా ఏ పేదవాడు ఉండ కూడదనే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సంకల్పం ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపింది.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ,30 లక్షల 75 వేల ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వడం దేశంలోనే చరిత్రజి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, వలంటీర్ల నియామకం విశాఖ నగరంలో 2 లక్షల మంది కోసం 58 లేఅవుట్లు, కొంత ప్రభుత్వ భూమి, మిగతా లాండ్ పూలింగ్ ద్వారా సేకరణకోర్టు కేసులు పరిష్కారం అయిన తరువాత డిఫారం పట్టా కు బదులు దస్తావేజు రిజిస్ట్రేషన్ చేసిస్తాంగృహ నిర్మాణం వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి - ఆర్థిక రంగంలో రాష్ట్ర జీడీపీ 1.34 శాతం పెరుగుతుందిమొదటి సంవత్సరం 15 లక్షల ఇళ్ళు కట్టిస్తున్నాం.

తరువాత సంవత్సరం 3 లక్షల టిడ్కో ఇళ్ళు, 12 లక్షల ఇళ్ళు మొత్తం 15 లక్షల ఇళ్ళ కట్టిస్తాం.

ఇంతకు ముందు ఇళ్ల స్థలాల మంజూరు లో దేశంలో 24 వ స్థానంలో ఉండగా, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానానికి చేరుకున్నాం.రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, కనీసావసరాలైన ఆహారం, నివాసం కల్పించడానికి ప్రాధాన్యంఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ళు ఇచ్చి లక్షల విలువైన ఆస్తి అందిస్తున్నాంరూ.56 వేల కోట్ల తో ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం, రూ. 7 వేల కోట్ల తో స్కూళ్ళు, అంగన్వాడీలు, పార్కులు, విలేజ్ క్లినిక్ లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం.ప్రతి ఒక్క పౌరునికి లబ్ధి చేకూర్చేలా ముఖ్యమంత్రి పరిపాలిస్తున్నారు జీవీఎంసీ కమీషనర్ జి.సృజన మాట్లాడుతూ,అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ళ స్థలం ఇస్తున్నాం 3 సార్లు ఇంటింటికీ తిరిగి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు నిబద్ధతతో, నిజాయితీగా జాబితా రూపొందించారు.ఇల్లు ఆత్మ గౌరవం- చిరునామా వల్ల గుర్తింపు లభిస్తుంది.

24,192 మంది ని టిడ్కో లబ్ధిదారులు గా గుర్తించాం.మిగిలిన 6 వేల మంది కి ఇంటి స్థలం ఇస్తాం. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంవివి సత్యనారాయణ,నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ సుజాత, జోనల్ కమీషనర్ రాము,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్ గా తీర్చుదిద్దుతాం

**- పేదలకు పట్టాలు ఇస్తే పెద్ద నాయుడు, చిన్న నాయుడు అడ్డుపడుతున్నారు**

**- ఆర్థిక రాజధానిగా విశాఖ ఎంపీ విజయసాయిరెడ్డి**



ములగాడ : ఆంధ్రప్రదేశ్ ను సంక్షేమాంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దుతామని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పశ్చిమ నియోజకవర్గం శ్రీహరిపురం జీవీఎంసీ గుల్లల పాలెం క్రీడమైదానంలో అర్హులైన పేదలకు ఇళ్ళపట్టాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. జీవీఎంసీ కమిషనర్ సృజన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ను సంక్షేమ ఆంధ్రప్రదేశ్ గా చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అయితే ఈ బృహత్తర కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తనయుడు లోకేష్ మోకాలడ్డుతున్నారని మండి పడ్డారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నిన పెదలందరికి ప్రభుత్వం సొంత ఖర్చుతో ఇల్లు కట్టివ్వడం ఖాయమని అన్నారు. అర్హులందరకు ఇల్లు పట్టాలను పంపిణీ చేస్తామన్నారు. పెదలందరికి ఇల్లు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పానికి పునాది వేశారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగాలంటే విశాఖపట్నం రాజధానిగా అవ్వాలని అందుకే ముఖ్యమంత్రి జగన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిని వదిలిపెట్టే అవకాశం లేదని, పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు ప్రభుత్వ భూమి ని ఆక్రమించి నరసింహ సినిమా హాల్ ను నిర్మించారని, దానిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పరువు నిలబెట్టాలని,నిల్చున్న కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కి కానుకగా ఇవ్వాలని ప్రజలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ మళ్ళా విజయప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోన్4 జెడ్సీ సింహాచలం, జీవీఎంసీ అధికారులు, వైకాపా నాయకులు భద్రి, దాడి సత్యన్నారాయన,కన్నబాబు, నాయకులు పూడి మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షులు జి వి ఎస్ ఎన్ రాజు, పుర్రి సురేష్ యాదవ్, కార్పొరేటర్ అభ్యర్థులు పి వి సురేష్, పిలక రాము, భల్లా లక్ష్మణరావు, మహిళా నేతలు తోనంగి రమణి, సి ఓ మహాదేవి, డ్వాక్రా గ్రూపు మహిళలు, ఆర్పీలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోదండరాముని విగ్రహాల ధ్వంసం చేసిన దండుగులపై చర్యలు తీసుకోవాలి

నాతవరం : విజయనగరం జిల్లాలోని నెల్లిమర్లలో కోదండరాముని విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపుమేరకు మెడికల్ సెల్ కన్వీనర్, నాతవరం మండల బిజెపి అధ్యక్షులు లాలం వెంకట రమణారావు ఆధ్వర్యంలో గురువారం నాతవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలోని నెల్లిమర్లలో 400 సంవత్సరాల క్రితంకు చెందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో కొంత మంది దుండగులు కోదండరాముని విగ్రహాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. తలబాగాన్ని తీసివేసి నీటికొలనులో వేయడం కిరాతక చర్య అన్నారు. రాష్ట్రంలో పురాతన దేవాలయాలకు తక్షణమే రక్షణ కల్పించాలని కోరారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా....



మధురవాడ : తమతో కలిసి చదువుకున్న స్నేహితుని కుటుంబానికి అండగా ఉండాలని ఒకటై ఆ కుటుంబాన్ని ఆదుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. బొట్టవానిపాలెంకు చెందిన నమ్మి అప్పలనాయుడు డిసెంబర్ 25వ మధ్యాహ్నం హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు.దీనితో నిరుపేద కుటుంబమైనా అప్పలనాయుడు భార్య పిల్లలు శోకసంద్రంలో మునిగిపోయారు. 2000వ సంవత్సరంలో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక్కటిగా కలిసి చదువుకున్న పదవతరగతి విద్యార్థులకు వాట్సాప్ ద్వారా సమాచారం తెలిసింది. మరణించిన నమ్మి అప్పల నాయుడుకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని అత్యంత పేద కుటుంబమని నమ్మి రమణ మొబైల్ సందేశాల విజ్ఞప్తి మేరకు స్పందించిన స్నేహితులు తమకు తోచిన విధంగా నమ్మి రమణకు డబ్బులు పంపగా సుమారు 63,250 రూపాయలు కూడింది దీనిని 30వ తేది బుధవారం నాడు నమ్మి అప్పలనాయుడు పెద్దకర్మ రోజు స్నేహితులంతా కలిసి నమ్మి అప్పలనాయుడు భార్య పిల్లలకు చెక్ రూపంలో ధన సహాయాన్ని అందజేశారు. కోవిడ్ కష్ట సమయంలో కుటుంబ పెద్దను కోల్పోయిన తన పాఠశాల స్నేహితుడు నమ్మి అప్పలనాయుడు కుటుంబానికి25000 రూపాయలు పాడి కేదారీశ్వరరావు (కేదార్) అందించటాన్ని తమ తోటి స్నేహితులు అభినందించారు.ఈ కార్యక్రమంలో 2000 బ్యాచ్ ఫ్రెండ్స్ ప్లస్ అధ్యక్షుడు కరణం సుబ్రహ్మణ్యం, సెక్రటరీ నమ్మిరమణ, క్యాషియర్ మామిడి దుర్గారావు, కార్యవర్గ సభ్యులుగురుమూర్తి,కె.అప్ప రావు పి.ప్రసాద్,పోతిన అనురాధ,కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఖైదీ సాబ్ పోస్టర్ విడుదల

మధురవాడ : హాట్టహాసంగా ఖైదీ సాబ్ గోడ పత్రికను విడుదలచేసిన భీమిలి నియోజకవర్గ జనసైనికులు, మహా విశాఖ 8 వార్డ్ పరిధి ఎండాడ పార్టీ కార్యాలయంలో డా..సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై రాష్ట్ర మంత్రి కొడలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందిస్తూ రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని అన్నారు ఈ సందర్భంగా మంత్రుల తీరును ఎండగడుతూ ఖైదీ సాబ్ గోడ పత్రికను విడుదలచేసారు. భీమిలి జనసైనికులు రైతులకు రానున్న అసెంబ్లీ సమావేశాల లోపు పరిహారం అందించాలని లేక పోతే జానాసినికులు రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా నాయకులు బి.వి.క్రిష్ణయ్య, 6 వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి పోతిన అనురాధ, సంతోష్ బరాటం, ఎన్.ఎన్.నాయుడు, వాంద్రసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలపై దాడులు విచారకరం : అశోక్‌గజపతి



విజయనగరం: రాష్ట్రంలో ఆలయాలపై దాడులు జరగడం విచారకరమని తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గతిపతిరాజు అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. విజయనగరం జిల్లా రామతీర్థానికి 400ఏళ్ల చరిత్ర ఉందన్నారు. రామతీర్థంలోని కోదండరాముని విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేసిన నేపథ్యంలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

**రేషన్ కార్డు,రైస్ కార్డు, ఆధార్ కార్డు అన్నీ ఉన్నా**

**సాంకేతిక లోపం కారణంగా చాలా కుటుంబాలు ఇక్కట్లకు గురవుతున్నాయి**

**కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కందుల నాగరాజు**

విశాఖపట్నం : రేషన్ కార్డు,రైస్ కార్డు,ఆధార్ కార్డు అన్నీ ఉన్నా సాంకేతిక లోపం కారణంగా చాలా కుటుంబాలు ఇక్కట్లకు గురవుతున్నాయని కే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కందుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేసారు. 32వ వార్డు లో పేద కుటుంబానికి చెందిన బసంతి నాయక్ అనే ఒరియా కుటుంబం తిండికి,బట్టలకు ఇబ్బందులు పడు తున్నారని తెలుసుకొని నాగరాజు ఆ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా కల్పించారు.కుటుంబ పెద్దను కోల్పోయి,మానసిక వికలాంగురాలైన కుమార్తెతో జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాన్ని చూసి నాగరాజు చలించిపోయారు.వెంటనే ఆ కుటుంబ సభ్యు లకు అవసరమైన దుస్తులు అందచేశారు.జనవరి 2020వరకు ఆమెకు వితంతు పింఛను వచ్చేదని తరువాత నుంచి రావట్లేదని నాగరాజువద్ద ఆ కుటుంబసభ్యులు వాపోయారు. వార్డు వాలంటీర్, సచివాలయ సిబ్బందిని ఫోనులో సంప్రదించి సాంకేతిక లోపాన్ని సరిచేయాలని, కుమార్తెకు వికలాంగ పింఛను వచ్చేలా చూడాలని కోరారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి, శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి ఆ కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తానని నాగరాజు హామీ ఇచ్చారు.ప్రభుత్వ నుంచి సహాయం(పింఛను) అందేవరకు ప్రతీ నెలా ఆ కుటుంబానికి అవసరమైన సహాయం చేస్తానని నాగరాజు ప్రకటించారు.



## విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ వంతెనల సామర్థ్య పరీక్షలు

- నెహ్రూ సెంటెనరీ వంతెనపై లైట్ వాహనాలకు మాత్రమే అనుమతి




విశాఖపట్నం : పోర్టు ట్రస్టు నిర్వహణ పరిధిలో ఉన్న నాలుగు వంతెనల సామర్థ్య పరీక్షలను నిర్వహించే బాధ్యతలను చెన్నైకి చెందిన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIRSERC) సంస్థకు పోర్టు అప్పగించింది. వంతెనలపై లోడ్ ఇతర అంశాలకు సంబంధించిన క్షేత్ర స్థాయి పరీక్షలు నిర్వహించిన సదరు సంస్థ నెహ్రూ సెంటినరీ వంతెన యొక్క బరువును మోయగలిగి సామర్థ్యం కొంత మేర తగ్గినట్లు ధృవీకరించింది. ఈ వంతెనపై నుంచి కేవలం లైట్ మోటార్ వాహనాలను మాత్రమే అనుమతించాలని సూచించింది. దీని ప్రకారం నెహ్రూ సెంటినరీ వంతెన పై నుంచి భారీ వాహనాల రాకపోకలను నిశేధిస్తూ విశాఖపట్నం పోర్టు ట్రస్టు నిర్ణయం తీసుకుంది. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని సూచించింది. దీని ప్రకారం లారీలు, బస్సులు ఇతర భారీ వాహనాల రాకాపోకోలను ఈ వంతెనపై నుంచి నడవడం నిషేధిస్తున్నట్లు పోర్టు వెల్లడించింది. ఈ వంతెనపై కేవలం లైట్ మోటార్ వాహనాలు మాత్రమే అనుమతిస్తామని పోర్టు ప్రకటించింది. ఈ మార్గంలో ప్రయాణించే భారీ వాహనాలు నాల్కో ,సౌత్ వెస్ట్ గేటు వైపు నుంచి అనకాపల్లి లెవల్ క్రాసింగ్ మీదుగా కాన్వెంట్ జంక్షన్ వైపు నుంచి నగరంలోకి అలాగే నగరంలో నుంచి వచ్చే వాహనాలు నాల్కో సౌత్ వెస్ట్ కాబిన్ నుంచి అనకాపల్లి లెవల్ క్రాసింగ్ మీదుగా బిరాంప్ ఓల్డ్ అంబేద్గర్ మార్గం గుండా వెళ్లాలని సూచించారు. నగరవాసులు ఈ మార్పులను గమనించాలని బ్రిడ్జికి సంబంధించిన మరమ్మత్తులు పూర్తి చేసి సంబంధిత అధికారులు అనుమతి ఇచ్చిన తరువాత మాత్రమే వంతెనపై రాకపోకలు అనుమతిస్తామని అప్పటి వరకూ నగర ప్రజలు సహకరించాలని పోర్టు యాజమాన్యం విజ్ఞ ప్తి చేసింది.

ఈసమాచారాన్ని ఇప్పటికే ఈమార్గంలో ఉన్న నేవీ, హెచ్ ఎస్ ఎల్, హెచ్ పిసిఎల్, ఐఓసిఎల్, బిపిసిఎల్, ఈఐపిసిఎల్, సిఎఫ్ ఎల్, విసిటిపి ఎల్, జీవీఎంసీ, పోలీస్ కమీషనర్, ఎపిఎస్ ఆర్టీసీ మరియూ జిల్లా యంత్రాంగానికి పోర్టు అధికారులు అందజేశారు.

## టీకా శుభవార్తతో.. కొత్త ఏడాదిలోకి?

### 'హ్యాపీ న్యూ ఇయర్' అంటోన్న డ్రగ్ కంట్రోలర్ జనరల్

దిల్లీ: కరోనా మహమ్మారి నుంచి విముక్తి కలిగించే టీకా శుభవార్తతో కొత్త ఏడాదిని మొదలుపెట్టే సూచనలు కన్పిస్తున్నాయి. అతి త్వరలో దేశంలో కొవిడ్ వ్యాక్సిన్ వినియోగానికి అనుమతులు లభించే అవకాశాలున్నట్లు డ్రగ్ కంట్రోలర్ జనరల్ డాక్టర్ వీజీ సోమని సూచనప్రాయంగా తెలిపారు. 'బహుశా.. చేతిలో ఏదో ఒక టీకాతో భారత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటుందేమో.. ప్రస్తుతానికి నేను చెప్పగలిగేది ఇంతే' అని సోమని అన్నారు. ఓ వెబినార్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. టీకా అత్యవసర వినియోగానికి అనుమతులపై నిపుణుల కమిటీ రేపు సమావేశం కానుంది. ఈ నేపథ్యంలో సోమని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## 'ప్రేరణ' కార్యక్రమము ద్వారా గిరిజన యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు...

### శిక్షణా కాలంలో ఉచితంగా భోజన మరియు వసతి సౌకర్యం

### జిల్లా పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా 'ప్రేరణ' కార్యక్రమం

### జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా 'ప్రేరణ' కార్యక్రమము ద్వారా గిరిజన యువతీ,యువకులకు ఉపాధి కోసం ఉచిత శికణను స్కిల్ డెవలప్మెంట్ ఇన్సిట్యూట్, విశాఖపట్నం మరియు జిల్లా పోలీసులు సంయుక్తంగా ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం జిల్లా ఎస్.పి., బొడ్డేపల్లి కృష్ణారావు ఐపి.ఎస్. సందర్శించి ముంచంగిపుట్టు, పెదబయలు, చింతపల్లి, గూడెంకొత్త వీధి, కొయ్యూరు, అనంతగిరి, డుంబ్రిగూడ మరియు హుకుంపేట మండలాలకు చెందినమారుమూల గ్రామాల నుంచి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన గిరిజన యువత (వీరిలో 30 మంది మహిళలు) మొత్తం 88 మందికి వివిధ విభాగాలైన 1. రిటైల్ సేల్స్ అసోషియేట్ 2. ప్రొడక్షన్/ మెషీన్ ఆపరేటర్, 3. మాన్యుఫాక్చరింగ్ అసిస్టెంట్ లైఫ్ సైన్సెస్

(30 మంది, 35 రోజులు) (29 మంది, 60 రోజులు) (29 మంది, 45 రోజులు)

విభాగాలలో స్వయం ఉపాధి కొరకు శిక్షణను స్కిల్ డెవలప్ మెంట్ ఇన్ఫిట్యూట్ వారు విశాఖపట్నం, ఆరిలోవలో ఈశిక్షణను ఇస్తున్నారు. ఈ శిక్షణా కాలంలో వీరికి భోజన మరియు వసతి సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తున్నారు. జిల్లా ఎస్పి .బొడ్డేపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన యువత చదువు తెలివితేటలు ఉన్నా వారికి సరైన అవకాశాలు లేక వెనుకబడిపోతున్నారని అన్నారు . దీనిని దృష్టిలో పెట్టుకుని విశాఖపట్నం ఆరిలోవలో గల స్కిల్ డెవలప్మెంట్ ఇన్ఫిట్యూట్ మరియు జిల్లా పోలీసులు కలిసిసంయుక్తంగా గిరిజన యువతకు ఉపాధి పొందేందుకు 'ప్రేరణ' పేరున ఈ శిక్షణా కార్యక్రమమును రూపొందించారు. జిల్లా ఓఎస్.ఎస్.సతీష్ కుమార్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ తాను తమిళనాడు రాష్ట్రంలోని సూదూర ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్నానని మీరు కూడా నాలాగే మారుమూల ప్రాంతాల నుంచి వచ్చి కొద్ది కాలం శిక్షణ తీసుకుంటే మీ భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. గతంలో ఈ శిక్షణ తీసుకున్న యువకులు వివిధ సంస్థలలో తమ ప్రతిభాపాటవాలతో ఆర్థిక ప్రయోజనం పొందుచున్నారని అన్నారు. మీరుకూడా అదే స్థాయిలో కష్టపడి ఈ శిక్షణలో నేర్పుతున్న విషయాలను శ్రద్ధతో నేర్చుకుని రాబోయే సోదర గిరిజనులకు మార్గదర్శకులవ్వాలని పిలుపునిచ్చారు .





అంతకు ముందు శిక్షణలో పాల్గొంటున్న గిరిజన యువతకు ప్రాధమికంగా కోవిడ్ 19 పరీక్షలు నిర్వహించి మూడు నెలల కాలానికి వీరందరికి మనిషి కి 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ను కల్పించడం జరిగిదని తెలిపారు . కార్యక్రమములో పాల్గున్న స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్ట్యూట్ స్కిల్ డెవలప్మెంట్ చీఫ్ మేనేజర్ జె.మహేష్ మాట్లడుతూ జిల్లా ఎస్పి కృష్ణారావు ఇపి.ఎస్., వారు రూపొందించిన 'ప్రేరణ' కార్యక్రమములో తమను భాగస్వామ్యం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సుశికుతులైన ఫ్యాకల్టీ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమము నిర్వహించబడుతుందని శిక్షణను క్రమశిక్షణతో విజయవంతముగా పూర్తిచేసుకున్న వారికి వివిధ సంస్థలలో ఉద్యోగాలను ఇప్పటికే కల్పిస్తున్నామని వారందరు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు.

అనంతరం ఉపాధి శిక్షణ పొందుతున్న గిరిజన యువతులకు జిల్లా ఎస్పీ నూతన సంవత్సర శు భకాంక్షలు తెలియజేసారు .. కార్యక్రమములో పి.శ్రీనివాసరావు, సీనియర్ మేనేజర్ హెచ్.పి.సి.ఎల్., స్కిల్ డెవలప్ మెంట్ ఇన్ఫిట్యూట్ విశాఖపట్నం, కె.ఆర్.కిరణ్ కుమార్, మేనేజర్, స్కిల్ డెవలప్ మెంట్ ఇన్ఫిట్యూట్ ఎ.వెంకటరావు, ఎన్. సన్యాసినాయుడు, ఇన్స్ పెక్టర్స్ ఏ.ఎస్.వి.ఎస్.రామకృష్ణ, స్కిల్ డెవలప్ మెంట్ ఇన్సిట్యూట్, ఫ్యాకల్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథుని క్యాలెండర్ ఆవిష్కరించిన స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ...



కంచరపాలెం : జీవీఎంసీ 50 వ వార్డు పరిది మురళీ నగర్ వద్ద శ్రీ సీతా రామాలయం సముదాయంలో వెలసిన శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ సాయినాధుని క్యాలెండర్లు శారదా పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు చేతుల మీదుగా గురువారం ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో స్వామీజీ క్యాలెండర్ లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ఆలయాన్ని తక్కువ సమయంలో చక్కగా అభివృద్ధి చేసిన కార్యదర్శి సనపల వరప్రసాదని అభినందించారు . కార్యక్రమంలో ఆలయ అర్చకులు అయాలురి రామశాస్త్రి మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు సత్వర సేవలు అందించండి



కంచరపాలెం : సచివాలయం ద్వార ప్రజలకు సత్వర సేవలు అందించాలని వైసీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు సచివాలయం సిబ్బందికి సూచించారు. ఈ మేరకు జీవీఎంసీ 54 వార్డు పరిధి ఐ టి ఐ కూడలి వద్ద నున్న 304 సచివాలయం ను గురువారం కె కె రాజు సందర్శించారు.

ఈ సందర్భంగా అక్కడ సచివాలయ సిబ్బంది, వాలంటర్ తో ఇళ్ల లబ్ధిదారుల వివరాలు, ఇతర సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతీ సంక్షేమ పథకం ప్రజల కు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో 54 వార్డు వైకా పా నాయకులు చల్లా ఈశ్వరరావు,కళ్యణ్, ఓంకార్,సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సినీనటుడు నర్సింగ్ యాదవ్ కన్నుమూత



హైదరాబాద్: సినీనటుడు నర్సింగ్ యాదవ్ (52) కన్నుమూశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో చేరిన ఆయన.. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. పలు సినిమాల్లో కామెడీ, విలన్ పాత్రల్లో నర్సింగ్ నటించి మెప్పించారు. తెలుగుతో పాటు తమిళ, హిందీ భాషల్లో కలిపి సుమారు 300 చిత్రాల్లో ఆయన నటించారు.

నర్సింగ్ యాదవ్ 1968 జనవరి 26న హైదరాబాద్‌లో జన్మించారు. హేమాహేమీలు' చిత్రంలో నర్సింగ్ సినీరంగ ప్రవేశం చేశారు. అనంతరం నటుడిగా ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఆయనకు బ్రేక్ ఇచ్చారు. ఆర్జీవీ దర్శకత్వంలో వచ్చిన 'క్షణక్షణం'లో నర్సింగ్ నటించారు. అనంతరం మాయలోడు, అల్లరిప్రేమికుడు, ముఠామేస్త్రి, మాస్టర్, నువ్వొస్తానంటే నేనొద్దంటానా, ఇడియట్, గాయం, పోకిరి, యమదొంగ, అన్నవరం, జానీ, ఠాగూర్, శంకర్‌దాదా ఎంబీబీఎస్ తదితర చిత్రాల్లో ఆయన కీలక పాత్రల్లో మెప్పించారు.



**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అరూప్ గోస్వామి నియామకానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేశారు. ఇందుకు సంబంధించిన గెజిట్‌ను కేంద్ర న్యాయశాఖ గురువారం విడుదల చేసింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్ జేకే మహేశ్వరీ బదిలీపై కేంద్ర న్యాయశాఖ సంయుక్త కార్యదర్శి నోటిఫికేషన్ జారీ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో చర్చల అనంతరం రాష్ట్రపతి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఏపీ హైకోర్టు, సిక్కిం హైకోర్టు అధికారులకు జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలు ఇందులో పొందుపరిచారు. సిక్కిం హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు స్వీకరించాలని జస్టిస్ మహేశ్వరీకి సూచించారు.**

## ఏపీ హైకోర్టు సీజే నియామకం నోటిఫికేషన్ జారీ

న్యూఢిల్లీ/అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అరూప్ గోస్వామి నియామకానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేశారు. ఇందుకు సంబంధించిన గెజిట్‌ను కేంద్ర న్యాయశాఖ గురువారం విడుదల చేసింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్ జేకే మహేశ్వరీ బదిలీపై కేంద్ర న్యాయశాఖ సంయుక్త కార్యదర్శి నోటిఫికేషన్ జారీ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో చర్చల అనంతరం రాష్ట్రపతి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఏపీ హైకోర్టు, సిక్కిం హైకోర్టు అధికారులకు జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలు ఇందులో పొందుపరిచారు. సిక్కిం హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు స్వీకరించాలని జస్టిస్ మహేశ్వరీకి సూచించారు.

కాగా జస్టిస్ అరూప్ గోస్వామి 1961 మార్చి 11న అసోంలోని జోర్హాట్‌లో జన్మించారు. గువాహటి ప్రభుత్వ న్యాయకళాశాల నుంచి 1985లో న్యాయశాస్త్ర పట్టా పొందారు.1985 ఆగస్టు 16న న్యాయవాదిగా తన పేరు నమోదు చేసుకున్నారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగం, ఉద్యోగ సేవలకు సంబంధించిన విభిన్న కేసులను ఆయన వాదించారు. గువాహటి హైకోర్టులో 2011లో అదనపు న్యాయమూర్తిగా, 2012లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.




# పండుగ ప్రత్యేక రైళ్ళు సర్వీసులు పొడిగింపు

**సంబల్‌పూర్-జమ్మూ తావి-సంబల్‌పూర్ స్పెషల్**
08309 సంబల్‌పూర్ నుండి ప్రతి సోమవారం, మంగళవారం, గురువారం & శనివారం 11.01.21 నుండి తదుపరి ఆర్డరు వరకు.
08310 జమ్మూ తావి నుండి ప్రతి గురువారం, శుక్రవారం, ఆదివారం & మంగళవారం 14.01.21 నుండి తదుపరి ఆర్డరు వరకు.

**భువనేశ్వర్-తిరుపతి-భువనేశ్వర్ వీక్లీ స్పెషల్**
08479 భువనేశ్వర్ నుండి ప్రతి శనివారం 02.01.21 నుండి 30.01.21 వరకు
08480 తిరుపతి నుండి ప్రతి ఆదివారం 03.01.21 నుండి 31.01.21 వరకు

**భువనేశ్వర్-పుదుచ్చేరి-భువనేశ్వర్ వీక్లీ స్పెషల్**
02898 భువనేశ్వర్ నుండి ప్రతి మంగళవారం 05.01.21 నుండి 26.01.21 వరకు
02897 పుదుచ్చేరి నుండి ప్రతి బుధవారం 06.01.21 నుండి 27.01.21 వరకు

**సంబల్‌పూర్-మంద్యుదిహ-సంబల్‌పూర్ స్పెషల్**
08311 సంబల్‌పూర్ నుండి ప్రతి బుధవారం & ఆదివారం 03.01.21 నుండి 27.01.21 వరకు
08312 మంద్యుదిహ నుండి ప్రతి గురువారం & సోమవారం 04.01.21 నుండి 28.01.21 వరకు

**పూరీ-సూరత్-పూరీ వీక్లీ స్పెషల్**
02827 పూరీ నుండి ప్రతి ఆదివారం 03.01.21 నుండి 31.01.21 వరకు
02828 సూరత్ నుండి ప్రతి మంగళవారం 05.01.21 నుండి 02.02.21 వరకు

**విశాఖపట్నం-నిజాముద్దిన్-విశాఖపట్నం స్పెషల్**
02851 విశాఖపట్నం నుండి ప్రతి సోమవారం & శుక్రవారం 01.01.21 నుండి 29.01.21 వరకు
02852 నిజాముద్దీన్ నుండి ప్రతి గురువారం, శుక్రవారం, ఆదివారం, మంగళవారం 03.01.21 నుండి 31.01.21 వరకు

**విశాఖపట్నం-లోకమాన్య తిలక్ (T)-విశాఖపట్నం స్పెషల్**
02857 విశాఖపట్నం నుండి ప్రతి ఆదివారం 03.01.21 నుండి 31.01.21 వరకు
02858 లోకమాన్యతిలక్ (T) నుండి ప్రతి మంగళవారం 05.01.21 నుండి 02.02.21 వరకు

**భువనేశ్వర్-ఆనందవిహార్ (T)-భువనేశ్వర్ స్పెషల్**
02819 భువనేశ్వర్ నుండి ప్రతి బుధవారం & ఆదివారం 03.01.21 నుండి 31.01.21 వరకు
02820 ఆనందవిహార్ (T) నుండి ప్రతి శుక్రవారం & మంగళవారం 05.01.21 నుండి 02.02.21 వరకు

**భువనేశ్వర్-చెన్నై సెంట్రల్-భువనేశ్వర్ వీక్లీ స్పెషల్**
02839 భువనేశ్వర్ నుండి ప్రతి గురువారం 07.01.21 నుండి 28.01.21 వరకు
02840 చెన్నై సెంట్రల్ నుండి ప్రతి శుక్రవారం 08.01.21 నుండి 29.01.21 వరకు

**భువనేశ్వర్-రామేశ్వరం-భువనేశ్వర్ వీక్లీ స్పెషల్**
08496 భువనేశ్వర్ నుండి ప్రతి శుక్రవారం 01.01.21 నుండి 29.01.21 వరకు
08495 పుదుచ్చేరి నుండి ప్రతి ఆదివారం 03.01.21 నుండి 31.01.21 వరకు

**పూరీ-పాట్నా-పూరీ వీక్లీ స్పెషల్**
08449 పూరీ నుండి ప్రతి సోమవారం 04.01.21 నుండి 25.01.21 వరకు
08450 పాట్నా నుండి ప్రతి బుధవారం 06.01.21 నుండి 27.01.21 వరకు

**పూరీ-లోకమాన్యతిలక్ (T)-పూరీ వీక్లీ స్పెషల్**
02866 పూరీ నుండి ప్రతి మంగళవారం 05.01.21 నుండి 26.01.21 వరకు
02865 లోకమాన్యతిలక్ (T) నుండి ప్రతి గురువారం 07.01.21 నుండి 28.01.21 వరకు

**విశాఖపట్నం-నిజాముద్దీన్-విశాఖపట్నం స్పెషల్**
02887 విశాఖపట్నం నుండి ప్రతి మంగళవారం, బుధవారం, గురువారం, శనివారం & ఆదివారం 02.01.21 నుండి 31.01.21 వరకు
02888 నిజాముద్దీన్ నుండి ప్రతి గురువారం, శుక్రవారం, శనివారం, సోమవారం & మంగళవారం 04.01.21 నుండి 02.02.21 వరకు

**విశాఖపట్నం-గాంధీధాం-విశాఖపట్నం వీక్లీ స్పెషల్**
08501 విశాఖపట్నం నుండి ప్రతి గురువారం, 07.01.21 నుండి 28.01.21 వరకు
08502 గాంధీధాం నుండి ప్రతి ఆదివారం 10.01.21 నుండి 31.01.21 వరకు

**భువనేశ్వర్-లోకమాన్య తిలక్ (T)-భువనేశ్వర్ స్పెషల్**
02880 భువనేశ్వర్ నుండి ప్రతి సోమవారం & గురువారం 04.01.21 నుండి 28.01.21 వరకు
02879 లోకమాన్య తిలక్ (T) నుండి ప్రతి బుధవారం & శనివారం 06.01.21 నుండి 30.01.21 వరకు

**భువనేశ్వర్-బెంగళూర్ కంటోన్మెంట్-భువనేశ్వర్ వీక్లీ స్పెషల్**
02845 భువనేశ్వర్ నుండి ప్రతి ఆదివారం 03.01.21 నుండి 31.01.21 వరకు
02846 బెంగళూర్ కంటోన్మెంట్ నుండి ప్రతి సోమవారం 04.01.21 నుండి 01.02.21 వరకు

**సంబల్‌పూర్-హౌరా-సంబల్‌పూర్ వీక్లీ స్పెషల్**
08306 సంబల్‌పూర్ నుండి ప్రతి శుక్రవారం 01.01.21 నుండి 29.01.21 వరకు
08305 హౌరా నుండి ప్రతి శనివారం 02.01.21 నుండి 30.01.21 వరకు

**పూరీ-జయానగర్-పూరీ వీక్లీ స్పెషల్**
08419 పూరీ నుండి ప్రతి గురువారం 07.01.21 నుండి 28.01.21 వరకు
08420 జయానగర్ నుండి ప్రతి శనివారం 09.01.21 నుండి 30.01.21 వరకు

**పూరీ-చెన్నై సెంట్రల్-పూరీ వీక్లీ స్పెషల్**
02859 పూరీ నుండి ప్రతి ఆదివారం 03.01.21 నుండి 31.01.21 వరకు
02860 చెన్నై సెంట్రల్ నుండి ప్రతి సోమవారం 04.01.21 నుండి 01.02.21 వరకు

**విశాఖపట్నం-చెన్నై సెంట్రల్-విశాఖపట్నం వీక్లీ స్పెషల్**
02869 విశాఖపట్నం నుండి ప్రతి సోమవారం 04.01.21 నుండి 25.01.21 వరకు
02870 చెన్నై సెంట్రల్ నుండి ప్రతి మంగళవారం 05.01.21 నుండి 26.01.21 వరకు

**విశాఖపట్నం-కడప-విశాఖపట్నం డైలీ స్పెషల్**
07488 విశాఖపట్నం నుండి ప్రతిరోజు 01.01.21 నుండి 31.01.21 వరకు
07487 కడప నుండి ప్రతిరోజు 02.01.21 నుండి 01.02.21 వరకు

డాయిల్ 139 సమగ్రమైన హెల్ప్‌లైన్ నెంబరు
మీ ప్రయాణ కాలంలో ఏదైనా సహాయం, విచారణ మరియు ఇబ్బందులు గురించి డాయిల్ చేయండి

అన్ని రైళ్ళు రిజర్వేషన్ చేసిన వసతితో నడుస్తాయి.
రిజర్వుడ్ టికెట్ లేని ప్రయాణికులు స్టేషన్ మరియు రైలులోనికి అనుమతించబడరు.

దయచేసి రైళ్ళు మరియు స్టేషన్లు నందు కోవిడ్-మార్గదర్శకాలు పాటించండి:
సక్రమంగా మాస్క్ ధరించండి, తమ చేతులు కడగటం / శానిటైజ్ చేయండి మరియు 6 అడుగుల భౌతిక దూరం పాటించండి.
We Care for you...

ఈస్ట్ కోస్ట్ రైల్వే
www.facebook/@EASTCOASTRailway1
www.twitter/@EastCoastRail

పూర్తి సమాచారం కొరకు దయచేసి లాగ్ఆన్ అవ్వండి: www.eastcoastrail.indianrailways.gov.in
PR-465/L/20-21


VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com